
శనివారం 28 ఫిబ్రవరి 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## సుజల స్రవంతికి రూ.600కోట్లు: నిమ్మల

- వివరాలు 7 లో.

# ప్రతి పేదకూ సొంతిల్లు



- 2029కి రాష్ట్రంలో ప్రతి ఒక్కరి కల సాకారం
- ఈ ఏడాది చివరికి 10 లక్షల ఇళ్లకు గృహప్రవేశాలు
- సొంతిల్లు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలి
- గత ప్రభుత్వంలో హౌసింగ్ అక్రమార్కులను శిక్షిస్తాం
- అగ్రిటెక్, పంచసూత్రాలతో సేద్యం బలోపేతం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతాం
- వ్యవసాయం, హౌసింగ్ బడ్జెట్ పద్దుపై ముఖ్యమంత్రి చంద్రబాబు

*ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా చేస్తాం. నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల దిగుబడులను వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచనున్నాం. ఐదేళ్ల వైసీపీ పాలనలో సేద్యం రంగం తీవ్రంగా నష్టపోయింది. ఆ పరిస్థితిని అధిగమించటానికే పంచసూత్ర ప్రణాళిక చేపట్టాం. వ్యవసాయ యాంత్రీకరణ, కృత్రిమమేధవంటి ఆధునిక పరిజ్ఞాన మేళవింపుతో రైతును రాజు చేసే చర్యలు చేపట్టాం. ఇక ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.*

*- చంద్రబాబు నాయుడు*

2

### అభివృద్ధి చెందిన రాష్ట్రాలతోనే

# దేశం బలోపేతం!

- కంపెనీలకు ఇచ్చే భూమికంటే రాష్ట్రానికి కలిగే ప్రయోజనం చాలాపెద్దది
- కష్టకాలంలో వెన్నంటి నిలచిన పవన్ కళ్యాణ్ నాకు జీవితాంతం పెద్దన్నే
- తిరుమల లడ్డూ కల్తీ బాధ్యులు చట్టంనుంచి తప్పించుకోలేరు
- రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది
- ఐడియాస్ ఆఫ్ ఇండియా -2026 సదస్సులో మంత్రి నారా లోకేష్

*అభివృద్ధి చెందిన రాష్ట్రాలే దేశాన్ని బలోపేతం చేస్తాయి. నైతికత, విలువలులేని అభివృద్ధికి అర్థంలేదు. వృద్ధిరేటు, పెట్టుబడులతోపాటు తదుపరి తరం విద్య కీలకపాత్ర పోషిస్తుందని నేను బలంగా నమ్ముతాను"*

*2047నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దాలన్నది మా లక్ష్యం. మా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట ఇస్తే అది జరిగి తీరుతుంది. ఆయన నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడమే మా ముందున్న కర్తవ్యం. మాపై ఎటువంటి వత్తిడి లేదు. ఎందుకంటే, సవాళ్లను ఇష్టంగా స్వీకరిస్తాం*

3




## నేడు విజయనగరానికి సీఎం

- చీపురుపల్లిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించనున్న చంద్రబాబు
- అనంతరం రావివలసలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ
- మధ్యాహ్నం ప్రజావేదిక సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి

- వివరాలు 2 లో.

### యూజర్ ఫ్రెండ్లీగా

## మనమిత్ర

- ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేసి త్వరలో 2.0 ప్రారంభిస్తాం
- అసెంబ్లీలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్

4

## వైసీపీ ఆఫీసుగా ఏయూ



- ఇదీ గత ప్రభుత్వ నిర్వాకం
- విజిలెన్స్ నివేదిక రాగానే మాజీ వీసీపై చర్యలు
- ఘనంగా వర్శిటీ శతాబ్ది ఉత్సవాలు
- శాసనసభలో విద్య, ఐటీ మంత్రి లోకేష్

4



### ఉత్తరాంధ్రకు

## మరో వరం!

- తరలివస్తున్న భారీ ఔషధ తయారీ కంపెనీ
- రాంబిల్లి సెజ్‌లో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ ఏర్పాటు
- నేడు మంత్రి లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన
- రూ.2,300 కోట్ల పెట్టుబడి.. 1,750 మందికి ఉద్యోగాల కల్పన

- వివరాలు 4 లో.

### సభను అడ్డుకోవడం..

# ప్రజాస్వామ్యానికి మంచిది కాదు



- మండలి ఛైర్మన్ పదవిపై గౌరవముందన్న మంత్రి అచ్చెన్న
- తిరుమల లడ్డూ అంశంపై కూటమి సభ్యులంతా చర్చకు సిద్ధం
- ఆరోపణలు కాదు... ఆధారాలతో చర్చకు రండి.
- ఎన్ని రోజుల చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- సభా గౌరవం కాపాడాలి... అడ్డంకులు సృష్టించొద్దు
- వైసీపీ తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం

6



7

### అంగన్వాడీల బలోపేతమే

## ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

8



### సంస్కృతి ప్రతిబింబించేలా

## 'నంది నాటకోత్సవాలు'

ఎఫ్‌డీసీపై సమీక్షలో మంత్రి దుర్గేష్ వెల్లడి

# ప్రతి పేదకూ సొంతిల్లు

- 2029కి రాష్ట్రంలో ప్రతి ఒక్కరి కల సాకారం
- ఈ ఏడాది చివరికి 10 లక్షల ఇళ్లకు గృహప్రవేశాలు
- సొంతిల్లు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలి
- గత ప్రభుత్వంలో హౌసింగ్ అక్రమార్కులను శిక్షిస్తాం
- అగ్రిటెక్, పంచసూత్రాలతో సేద్యం బలోపేతం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతాం
- వ్యవసాయం, హౌసింగ్ బడ్జెట్ పద్దుపై ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రతి పేదవానికీ సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే సుమారు 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేపట్టామని... మొత్తంగా ఈ ఏడాది చివరినాటికి 10 లక్షల ఇళ్లకుపైగా గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇళ్లులేని పేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో హౌసింగ్, వ్యవసాయ శాఖ పద్దులపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "గత పాలకులు గృహ నిర్మాణ రంగంలో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ఇసుక విధానాన్ని కూడా అస్తవ్యస్తం చేసి అవినీతికి పాల్పడ్డారు. ఈ అక్రమాల్లో భాగస్వాములైన వారిని చట్టపరంగా శిక్షిస్తాం. రాష్ట్రంలో 2.2 లక్షల కుటుంబాలకు ఇంటి జాగాలు లేవు. వారందరికీ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఉచితంగా కేటాయిస్తాం. అందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలను ముమ్మరంగా చేపడుతున్నాం. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను రాయచోటి నుంచి ప్రారంభించాం. ఈ ఏడాది ఉగాదిలోగా దాదాపు 3 లక్షల ఇళ్లల్లో గృహప్రవేశాలు చేయిస్తాం. జూన్‌కు 2.26 లక్షలు, సెప్టెంబరులో 2.10 లక్షల ఇళ్లకు కూడా గృహప్రవేశాలు జరిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటాయి. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలోనే దీనిపై కార్యాచరణ చేపడతాం. 2029లోగా పేదలందరికీ ఇళ్లు కట్టించటంతోపాటు ఉచితంగా ఇంటి స్థలాలు కూడా ఇస్తాం" అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

### వ్యవసాయంలో యాంత్రీకరణతోపాటు ఏఐ సేవలు

"అగ్రిటెక్‌తోపాటు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాలతో వ్యవసాయరంగాన్ని బలోపేతం చేస్తున్నాం. జాతీయ స్థూల ఉత్పత్తిలో 10 శాతంమేర వ్యవసాయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంట్రిబ్యూట్ చేస్తోంది. రైతు సంక్షేమమే రాష్ట్రాభివృద్ధికి పునాది. రైతులకు ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్‌కు బడ్జెట్ కేటాయింపులు భారీగా చేశాం. రాష్ట్రంలో 22.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. ఈ ఏడాది 69 వేల కొత్త కనెక్షన్లు ఇచ్చాం. 2025-26లో ఉచిత విద్యుత్ కోసం రూ.13,722 కోట్లు కేటాయించాం. ప్రతి రైతుకు 3 విడతల్లో రూ.20,000 ఆర్థిక సాయాన్ని ఇస్తామని ఎన్నికల ముందు చెప్పాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చింది. ఇప్పుడు రాష్ట్రవాటాగా రూ.14,000, కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలుపుకుని రూ.20 వేలు ఇస్తున్నాం. 47 లక్షలమంది రైతులకు 2 విడతల్లో రూ.6,309 కోట్లు రైతులకు అందించాం. రూ.310 కోట్లు పంట నష్టం సొమ్మును చెల్లించాం. ధాన్యం కొనుగోళ్లల్లోనూ పారదర్శకత పాటిస్తూ 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నాం. రూ.10,816 కోట్ల మేర రైతులకు నేరుగా చెల్లించాం. గత ప్రభుత్వం రైతులకు పెట్టిన బకాయిలు రూ.1,670 కోట్లు మేమే చెల్లించాం. వ్యవసాయ యాంత్రీకరణతోపాటు ఏఐ ఆధారిత సేవలు రైతులకు అందుబాటులోకి తీసుకువస్తాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీ పెట్టుబడులు

"ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి రూ.14,230 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 8,168 గ్రామాల్లో 15 లక్షలమంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. 50 లక్షల ఎకరాలకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాం. రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం 400 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు వస్తున్నాయి. దాన్ని 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధికి రూ.30 వేల కోట్లతో క్లస్టర్ ప్రణాళిక చేపట్టామని, ప్రైవేటు రంగంలో వచ్చే పెట్టుబడులతో కలిపి రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా తయారు చేస్తాం. ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50 విద్యుత్ అందిస్తూ ఏపీని ఆక్వా కల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఏలూరులో ప్రపంచంలోనే అతిపెద్ద కోకో సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. నీటి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు 6.67 మీటర్లు పెరుగుదల కనిపించింది. రాష్ట్రంలో సగటు 7.31 మీటర్లు మేర భూగర్భ జలాలు ఉన్నాయి. భూ గర్భ జలాలు పెరగడంతో రూ.95 కోట్ల విద్యుత్ ఆదా అయ్యింది. 20 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల విస్తరణ కూడా జరిగింది. రూ.1,634 కోట్ల జీఎస్‌డీపీ వృద్ధి చెందింది. ఈ యజ్ఞంలో సాగునీటి సంఘాలు కూడా భాగస్వాములు కావాలి. రైతులకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తాం. కౌలు రైతులను కూడా ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

---

## సౌందరరాజన్ మరణం విచారకరం: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు సౌందర్ రాజన్ మరణం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "ఆలయాల సంప్రదాయాలను, స్వతంత్రతను కాపాడేందుకు జీవితాంతం కృషి చేసిన సౌందర్ రాజన్ ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయం. ఆయన ఆత్మశాంతికై ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా" అని పేర్కొన్నారు.


### ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి

చిలుకూరు క్షేత్రంలోని బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు ఎం.వి.సౌందరరాజన్ మరణంపట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "వైకుంఠ ప్రాప్తి పొందిన సౌందరరాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా. విద్యావేత్తగా, ఆధ్యాత్మికవేత్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. వాక్ పత్రిక ద్వారా ఆలయాలను పరిరక్షించుకోవాలనే చైతన్యాన్ని భక్తులలో పెంచే ప్రయత్నం చేశారు. సౌందరరాజన్ కుమారుడు రంగరాజన్‌కు, ఇతర కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని పేర్కొన్నారు.

## నేడు విజయనగరానికి సీఎం

- చీపురుపల్లిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించనున్న చంద్రబాబు
- అనంతరం రావివలసలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ
- మధ్యాహ్నం ప్రజావేదిక సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో నిర్వహించే హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, ఎన్టీఆర్ భరోసా పింఛన్లపంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 09.30కు అమరావతి నుంచి బయలుదేరి 11.10 గంటలకు చీపురుపల్లి మండలంలోని రావివలస గ్రామానికి చేరుకుంటారు. 11.30 గంటలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు చేరుకుంటారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారినపడకుండా 14ఏళ్లు దాటిన బాలికల కోసం నిర్వహిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో వ్యాక్సినేషన్ వేయించుకోవడానికి వచ్చిన బాలికలతో సీఎం ముఖాముఖి నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.45లక్షలమంది బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ అందిస్తున్నారు. 12 గంటలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి ప్రారంభిస్తారు. జాతీయస్థాయిలో జరిగే ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో సీఎం రావివలసలో పాల్గొంటారు. తర్వాత ఏపీలో చేపట్టనున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2.50కి రావివలసలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల ఇళ్లకువెళ్లి పేదలకు పింఛన్ల పంపిణీ చేస్తారు. అనంతరం సాయంత్రం 3.15 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతారు. జిల్లా పర్యటన అనంతరం రాత్రి 7.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.



## వైసీపీ నేత బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్
## త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించిన లోకేష్

అమరావతి (చైతన్య రథం): వైకాపా నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు.ఆయనకు గురువారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబీకులు హైదరాబాద్‌కు తరలించారు. శుక్రవారం తెల్లవారుజామున అక్కడి సిటీ న్యూరో సెంటర్‌లో చేర్పించారు. ప్రస్తుతం బొత్సకు చికిత్స కొనసాగుతోందని.. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా

సీనియర్ లీడర్ బొత్స సత్యనారాయణ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యం, శక్తితో తిరిగి రావాలని కోరుకుంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## 'నా కుమారుడి పెళ్లికి రండి'

అమరావతి (చైతన్య రథం): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మార్చి 5న భట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహం హైదరాబాద్‌లో జరగనున్న సంగతి తెలిసిందే. ఈ వివాహానికి చంద్రబాబును విక్రమార్క సవినయంగా ఆహ్వానించారు.



# అభివృద్ధి చెందిన రాష్ట్రాలతోనే

# దేశం బలోపేతం!

- కంపెనీలకు ఇచ్చే భూమికంటే రాష్ట్రానికి కలిగే ప్రయోజనం చాలాపెద్దది
- కష్టకాలంలో వెన్నంటి నిలచిన పవన్‌కళ్యాణ్ నాకుజీవితాంతం పెద్దన్నే
- తిరుమల లడ్డూ కల్తీ బాధ్యులు చట్టంనుంచి తప్పించుకోలేరు
- రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది
- ఐడియాస్ ఆఫ్ ఇండియా -2026 సదస్సులో మంత్రి నారా లోకేష్




ముంబయి (చైతన్య రథం): “అభివృద్ధి చెందిన రాష్ట్రాలే దేశాన్ని బలంగా తయారుచేస్తాయి. నైతికత, విలువలు లేని అభివృద్ధికి అర్థంలేదు. వృద్ధిరేటు, పెట్టుబడులతోపాటు తదుపరి తరం విద్య కీలకపాత్ర పోషిస్తుందని నేను బలంగా నమ్ముతాను” అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ముంబయిలో ఎబిపి నెట్‌వర్క్ ఆధ్వర్యాన ‘ఐడియాస్ ఆఫ్ ఇండియా -2026’ పేరిట నిర్వహించిన సదస్సుకు మంత్రి నారా లోకేష్ అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ఎబిపి జర్నలిస్టు మేఘప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... “2047నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దాలన్నది మా లక్ష్యం. మా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట ఇస్తే అది జరిగి తీరుతుంది. ఆయన నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడమే నా ముందున్న కర్తవ్యం. మాపై ఎటువంటి వత్తిడి లేదు. ఎందుకంటే, సవాళ్లను ఇష్టంగా స్వీకరిస్తాం” అన్నారు. ఫైర్ సైడ్ చాట్‌లో మోడరేటర్ అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... “కష్టకాలంలో వెన్నంటి నిలచిన పవన్ కళ్యాణ్ నా బిగ్ బ్రదర్. జీవితాంతం ఆయన నాకు పెద్దన్నే. ఇప్పుడు అమరావతి అనేది భవిష్యత్తు. పారిశ్రామికవేత్తలు ఇప్పుడు ఏపీకి రాలేకపోతే తర్వాత ఎందుకు రాలేకపోయామని బాధపడతారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ విషయంలో కూడా అదే జరిగింది. మీరు ప్రతి వందరోజులకోసారి అమరావతిని సందర్శించండి. అక్కడ రాజధాని నిర్మాణం ఎంతవేగంగా జరుగుతుందో చూడండి. భారతదేశం గర్వించేలా పనులు శరవేగంగా సాగుతున్నాయి” అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### మేం పారిశ్రామిక క్లస్టర్ల నిర్మాణం చేపడుతున్నాం

“రాజధాని పేరిట మేము కేవలం నగరాన్ని మాత్రమే నిర్మించడం లేదు. ఎకనమిక్ క్లస్టర్లను నిర్మిస్తున్నాం. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్ల నిర్మాణం చేపడుతున్నాం. ఆయా రీజియన్ల పరిధిలో పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. క్లస్టర్ అంటే ఒక సెక్టార్‌ను తీసుకురావడం. ఉదాహరణకు... ఎలక్ట్రానిక్స్ తయారీ. అంటే ఒక కంపెనీని తీసుకురావడం కాదు. ఫ్యాక్స్‌కాన్ ఐఫోన్ అసెంబుల్ చేయడంతోపాటు అవసరమైన అన్ని కాంపోనెంట్ తయారీదారులను ఒకచోటకు తీసుకురావడం. దీనిని నేను వర్టికల్ అంటాను. హారిజంటల్ అంటే నేను ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ. ఏపీ పారిశ్రామికాభివృద్ధిలో ఈ వైబ్రెంట్ క్లస్టర్లు కీలకపాత్ర వహిస్తున్నాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదాన్ని మేం బలంగా నమ్ముతాం. క్లస్టర్ బేస్డ్ విధానం ద్వారా అభివృద్ధి వికేంద్రీకరణ సుసాధ్యం చేయవచ్చు” అని లోకేష్ ఉద్ఘాటించారు.

### డేటా సెంటర్ పాలసీతో యావత్ దేశానికి ప్రయోజనం

“మేం కలెక్టివ్ ఫెడరలిజం గొప్పతనాన్ని విశ్వసిస్తాం. మేము రాజకీయంగా ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ మా హృదయంలో భారతదేశం ఉంది. మా ముఖ్యమంత్రి చంద్రబాబు తన సుదీర్ఘ ప్రయాణంలో దేశాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందిస్తూ వచ్చారు. నాడు టెలికాం డీ రెగ్యులరైజేషన్ ద్వారా ప్రజలకు మేలు జరిగింది. అదేతరహాలో నేడు ఏవియేషన్ సెక్టార్‌లో పీపీపీ విధానానికి మా వంతు సహకారాన్ని అందిస్తున్నాం. అదేతరహాలో డాటా సెంటర్ పాలసీ కోసం మేం తీవ్రంగా ప్రయత్నించి సఫలీకృతమయ్యాం. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్టవ్, ప్రధాని కార్యాలయ సహకారంతో యావత్ భారతదేశానికి ప్రయోజనం చేకూర్చే ఫ్రేమ్ వర్క్‌ను మేం రూపొందించాం. కలెక్టివ్ ఫెడరలిజంలో ఒక రాష్ట్రంగా మేం మా వాటా హక్కులు, ఇన్సెంటివ్స్ పొందుతాం. 2024 ఎన్నికల్లో మేం తెలుగు ప్రజల హక్కులను కాపడతామని మాత్రమే చెప్పాం. ఇచ్చిన మాట ప్రకారమే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడాం. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సుమారు 16వేలకోట్ల మేర ఆర్థికసాయం అందించాయి. మేం చేపట్టిన నిర్మాణాత్మక కృషి కారణంగా ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లో పయనిస్తూ దేశాభివృద్ధికి సహకరిస్తోంది. ఇప్పుడు పారిశ్రామికవేత్తలు ఏపీని ఎంచుకోవడానికి మూడు ప్రధాన కారణాలున్నాయి. ఒకటి అద్భుతమైన ట్రాక్ రికార్డు కలిగిన, అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి మా వద్ద ఉండటం. రెండవది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. కేవలం 17నెలల్లో దేశంలోనే అతిపెద్దదైన ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు అన్ని అనుమతులూ ఇచ్చాం. మార్చి 3వవారంలో ఆ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం. మూడవది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. ఢిల్లీలో ప్రధాని మోడీ, ఆంధ్రప్రదేశ్‌లో నాయుడు. వారిద్దరి కాంబినేషన్‌ను నేను నమో (నాయుడు-మోడీ) అని పిలుస్తాను. ఫలితంగా మేం పెద్దఎత్తున పెట్టుబడులను రాబట్టగలుగుతున్నాం. మొత్తం భారతదేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి రావడానికి వారి నాయకత్వమే ప్రధాన కారణం” అని మంత్రి లోకేష్ విశదీకరించారు.

### భూమి విలువకంటే కంపెనీల రాకతో రాష్ట్రానికి అధిక ప్రయోజనం

“కాంపిటీటివ్ అడ్వంటేజ్‌లో భాగంగా మేం ఎకరా 99 పైసలకే ప్రధాన కంపెనీలకు భూములిస్తున్నాం. ఫార్ఛ్యూన్ 500 కంపెనీలను తీసుకొచ్చేందుకు ప్రత్యేక పాలసీ రూపొందించాం. మేము ఇచ్చే భూమికంటే ఆ కంపెనీలు సృష్టించే ఎకోసిస్టమ్ చాలా రెట్లు పెద్దది. ఉదాహరణకు కాగ్నిజెంట్ సిఇఓ రవికుమార్‌ను నేను దావోస్‌లో కలిసి మాట్లాడాను. రెండోసారి దావోస్ వెళ్లేటప్పటికీ విశాఖలో ఆ కంపెనీ భూమిపూజ చేసింది. వచ్చే ఏడాది మూడోసారి దావోస్‌కు వెళ్లే సమయానికి భవనాలు కూడా పూర్తవుతాయి. దీనిద్వారా విశాఖపట్నంలో మా యువతకు సుమారు 25,000 ఉద్యోగాలు వస్తాయి. ఆ కంపెనీ రాకతో ఏటా 1500 కోట్ల ఆర్థిక కార్యకలాపాలు వస్తాయి. భూమి విలువకంటే ఆ కంపెనీ ద్వారా రాష్ట్రానికి లభించే ప్రయోజనం ఖచ్చితంగా పెద్దదే. అది నా కాంపిటిటివ్ అడ్వాంటేజ్. ఎకో సిస్టమ్‌లు నిర్మించాలంటే కంపెనీలు, ఆసుపత్రులు, ఎంటర్‌టైన్‌మెంట్, విద్యాసంస్థలు తీసుకురావాలి. ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి వైబ్రెంట్ ఎకోసిస్టమ్ నిర్మించాలని నేను కోరుకుంటున్నాను” అన్నారు.

### ఏఐ సదస్సులో కాంగ్రెస్ తీరు సరికాదు

“ఢిల్లీలో ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ అనుసరించిన వైఖరి భారతదేశ ఇమేజ్‌ను మసకబార్చేలా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 21దేశాల అధినేతలు అక్కడున్నారు. ప్రతిష్టాత్మక గ్లోబల్ ఫోరంపైకి రాజకీయాలను తీసుకురావడం చాలా తప్పు. కాంగ్రెస్ అలా చేసి ఉండాల్సింది కాదు. రాజకీయ పార్టీగా మేం ఖండించాం. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వస్తే, మునుపటి ప్రభుత్వాల సమయంలో కూడా మేము వ్యతిరేకించలేదు. మేము ఎవరికీ లెటర్లు రాయలేదు. ఎల్లప్పుడూ పరిశ్రమలను స్వాగతించాం. ప్రభుత్వం తెచ్చిన వివిధ పాలసీలు, ఫ్రేమ్‌వర్క్‌లపై భిన్నాభిప్రాయాలుంటే పార్లమెంట్‌లో పోరాడవచ్చు. కానీ గ్లోబల్ ఫోరంలో దేశ ప్రతిష్టను దిగజార్చడం మంచి పద్ధతి కాదు. యుఎస్ ట్రేడ్ డీల్‌లో ఏర్పడిన గందరగోళం నేపథ్యంలో మేం సంక్షోభంనుంచి అవకాశాలను వెదుక్కున్నాం.ట్రేడ్ వార్ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి అన్ని రాష్ట్రాలు రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్‌లో మార్పులు చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద ఆక్వా ఎగుమతి దారుగా ఉన్న మేము... ట్రేడ్ వార్ సందర్భంగా రైతులకు మద్దతుగా నిలిచి, కొత్త మార్కెట్లను అన్వేషించాం. రష్యా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా మార్కెట్లకు ద్వారాలు తెరిచాం. ఆ తర్వాత ట్రేడ్ డీల్ వచ్చింది. అది మొత్తం ఎకోసిస్టమ్ ఇంకా వేగంగా పెరగడానికి దోహదపడింది. అదే ఇరు ప్రాంతాలకు ప్రయోజనం కలిగించే విన్-విన్ విధానానికి దారితీసింది” అని మంత్రి లోకేష్ విశ్లేషించారు.

### లడ్డూ కల్తీ బాధ్యులు తప్పించుకోలేరు

“తిరుమల లడ్డూలో 2019-24 మధ్య పెద్దఎత్తున కల్తీ జరిగిన మాట వాస్తవం. లడ్డూ తయారీలో వివిధరకాల కెమికల్ కాంపౌండ్స్ వినియోగించారు. అప్పట్లో మేం అధికారంలో లేము. జగన్ హయాంలో జరిగిన అపచారానికి రాష్ట్రానికిప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా నేను ప్రపంచవ్యాప్తంగా విస్తరించివున్న హిందూ సమాజానికి క్షమాపణ చెబుతున్నాను. తిరుమల లడ్డూతో ప్రపంచవ్యాప్త హిందూ భక్తులకు ఎమోషనల్ కనెక్టివిటీ ఉంది. ఈ ప్రసాదాన్ని స్వీకరించేటప్పుడు కూడా చెప్పులు వదిలి తీసుకుంటాం. కల్తీకారకులపై మేం కఠిన చర్యలు తీసుకుంటాం. సిట్ నివేదిక ప్రకారం మాజీ టీటీడీ చైర్మన్‌తో సహా ఏ ఒక్కరూ చట్టంనుంచి తప్పించు కోలేరు. రేపు ఎవరైనా ఇలాంటి క్రైమ్ చేయాలను కుంటే వెయ్యిసార్లు ఆలోచించాలి. తిరుమలలో వరల్డ్-క్లాస్ టెస్టింగ్ ఫెసిలిటీ నిర్మిస్తున్నాం” అని వివరించారు.

### రెడ్‌బుక్‌లో జగన్ పేరు ఉందో లేదో త్వరలో తెలుస్తుంది


గత ఐదేళ్లలో మా పార్టీ కార్యకర్తలు, ప్రజలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. అలా చేసినవారి పేర్లు రెడ్ బుక్‌లో ఉంటాయి. లా బ్రేక్ చేసినవాళ్లు, దాన్ని ప్రేరేపించిన రాజకీయ నాయకులు, టార్చర్ చేసినవాళ్ల పేర్లు ఉంటాయి. అందులో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది. చంద్రబాబు నాయుడు టఫ్ టాస్క్‌మాస్టర్. 10 కేజీలు లిఫ్ట్ చేయగలిగితే 14 కేజీల టార్గెట్ ఇస్తారు. 14 కిలోలు మోస్తే 18కిలోలు ఇస్తారు. దీనికి అంతం ఉండదు. ఆయన ఇచ్చిన టాస్క్ పూర్తిచేయడమే మా పని. చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల యంగ్ మ్యాన్. ఆయన ఇప్పటికీ 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారు. అతను టేబుల్‌కు తీసుకువచ్చే ఎనర్జీ అది. క్వాంటమ్ వ్యాలీపై మొదటిసారి నన్ను మీటింగ్‌కు పిలిచి దాని గురించి అడిగారు. నేను సెల్ ఫోన్‌లో టేబుల్ కింద చాట్ జిపిటిలో సెర్చ్ చేస్తున్నాను. క్వాంటమ్ కంప్యూటింగ్‌మీద వన్-పేజ్ నోట్ ఇవ్వాలని కోరారు. స్టాన్‌ఫోర్డ్ ఎంబిఏ చదివినా నాకు దానిపై అవగాహన లేదు. కానీ చంద్రబాబు నాయుడుకు ఉంది. ఆయన ఆలోచనలను అందుకోవడం చాలాకష్టం.11 ఏళ్లలోపు చిన్నారులకు సోషల్ మీడియా అందుబాటులో ఉండకూడదు. 16ఏళ్ల లోపువారికి ఏజ్-అప్రాప్రియేట్ కంటెంట్ మాత్రమే డిసెమినేట్ అవ్వాలి. ఇప్పుడు ప్రాపర్ ఫ్రేమ్‌వర్క్ లేకపోవడంవల్ల దీనిని అమలు చేసేందుకు సవాళ్లు ఎదురవుతున్నాయి. దీనిపై మేము పేరెంట్స్, ప్లాట్‌ఫామ్ ప్లేయర్స్‌తో మాట్లాడుతున్నాము. స్ట్రాంగ్ సేఫ్‌గార్డ్స్ ఉండాలి. నా సన్ నా ఫేస్‌బుక్ అకౌంట్ తీసుకుని బ్రౌజ్ చేయకూడదు. స్ట్రాంగ్ గార్డ్‌రైల్స్ క్రియేట్ చేయాలి.లేకపోతే చాలా డేంజరస్. దీనిపై మేంచేస్తున్న కసరత్తు 90రోజుల్లో పూర్తవుతుందని నేను నమ్ముతున్నాను” అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.





# వైసీపీ ఆఫీసుగా ఏయూ

- ఇదీ గత ప్రభుత్వ నిర్వాకం
- విజిలెన్స్ నివేదిక రాగానే మాజీ వీసీపై చర్యలు
- ఘనంగా వర్సిటీ శతాబ్ది ఉత్సవాలు
- శాసనసభలో విద్య,ఐటీ మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వంలో ఆంధ్ర యూనివర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖ సిటీ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆంధ్రా యూనివర్సిటీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలు చేపట్టాలని, వర్సిటీలోని వివిధ వసతి గృహాలు, విభాగాల్లో పనిచేస్తున్న రోజువారీ వేతన సిబ్బంది, ఎన్ఎంఆర్, 28రోజుల వేతన ఉద్యోగులను కనీస వేతన శ్రేణి ఉద్యోగులుగా (ఎంటిఎస్) పరిగణించడం, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఏపీలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా వివిధ పోస్టుల్లో నియమించుకున్నారు. దానిపై ఇప్పుడు ప్రత్యేకంగా మ్యాన్ పవర్ ఆడిట్ నిర్వహిస్తున్నాం. రాబోయే 30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అనర్హులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాంట్రాక్ట్, ఎంటిఎస్ సిబ్బంది రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు. మ్యాన్‌పవర్ ఆడిట్ తర్వాత ఫైనాన్స్‌తో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటాం. మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. నివేదిక రాబోయే 45రోజుల్లో వస్తుంది. ఆ రిపోర్టు వచ్చాక కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ వెల్లడించారు. ఆంధ్రావర్సిటీ 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో 29వ ర్యాంక్‌లో ఉండగా, 2023నాటికి 76వ ర్యాంక్‌కు పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 41వ ర్యాంకుకు తెచ్చాం. ఇప్పుడు టాప్-10లోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. యూనివర్సిటీ కేటగిరిలో 2019లో 16వ ర్యాంకులో ఉండగా, 2023నాటికి 43వ ర్యాంకుకు పడిపోయింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2025లో 23వ ర్యాంకుకు తెచ్చాం. వందేళ్ల ఉత్సవాలను ఘనంగా జరపాలని గౌరవ సభ్యులు కోరారు. రేపు విశాఖ పర్యటనలో వీసీని కలిసి కార్యక్రమ నిర్వహణపై సమీక్షిస్తా. సభ్యులు కూడా తమ అభిప్రాయాలను తెలియజేస్తే ఘనంగా శతాబ్ది ఉత్సావాల నిర్వహణకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

# యూజర్ ఫ్రెండ్లీగా మనమిత్ర

**ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేసి త్వరలో 2.0 ప్రారంభిస్తాం - అసెంబ్లీలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్**



అమరావతి (చైతన్యరథం): "ప్రస్తుతం రాష్ట్రంలో మనమిత్ర ద్వారా 943 సేవలు అందిస్తున్నాం. ఇప్పటివరకు ఈ యాప్ ద్వారా 1.48కోట్ల సేవలు అందించాం. వాట్సాప్ సర్వీసులపై వినియోగదారులనుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటున్నాం. ఏఐ ఇంటిగ్రేషన్ చేసి ఈ యాప్‌ను మరింత యూజర్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దుతున్నట్టు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మనమిత్ర వాట్సాప్ సేవలపై శాసనసభలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ... వాట్సాప్ సేవలవల్ల సమయం ఆదా అవుతోంది. ఎటువంటి ఫీజు లేకుండా సేవలందించడం హర్షణీయం. అయితే యాప్ బాగా స్లోగా ఉండటంవల్ల అందరూ ఉపయోగించుకోలేక పోతున్నారు. ఇతర యాప్‌ల మాదిరి ఒకసారి వివరాలు నమోదుచేశాక మళ్లీ చేసే అవసరం లేకుండా చూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కూడా ఉపయోగించుకునేలా మరింత యూజర్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దాలని కోరారు. మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... మనమిత్ర ప్లాట్ ఫాంపై మేం ఎలాంటి డేటా స్టోర్ చేయడం లేదు. వాట్సాప్ అనేది ఒక హైవే. డేటా డిపార్ట్‌మెంట్ వద్ద ఉంటుంది. దీనివల్ల ప్రతిసారీ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం వివిధ విభాగాల్లో ప్రాసెస్‌ను డిజిటలైజ్ మాత్రమే చేయడం జరిగింది. ఇప్పుడు ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ఈరోజు అన్ని సేవలు సెల్ ఫోన్‌లో ఒక్క బటన్ నొక్కడం ద్వారా ఇంటి ముంగిటకు వస్తున్నాయి. అదే బటన్ ద్వారా ప్రజలకు అవసరమైన పౌరసేవలు, సర్టిఫికెట్లు అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన నాకు యువగళం పాదయాత్ర సమయంలో వచ్చింది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సింగిల్ ఫోన్ నెంబర్ ద్వారా పెద్దఎత్తున వాట్సాప్ సేవలు అందిస్తున్నాం. ఇంకా స్పీడ్ పెంచాలి. వెనువెంటనే రిసీట్ రావాలి. క్యూఆర్ కోడ్ సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. సభ్యులు మనమిత్ర యాప్‌కు సంబంధించి ఫీడ్ బ్యాక్ ఇవ్వండి. 90రోజుల యాక్షన్ ప్లాన్ తీసుకొని మనమిత్ర 2.0 ప్రారంభిస్తాం. దీనిపై డోర్ టు డోర్ టు క్యాంపెయిన్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ కోరారు.

## ఉత్తరాంధ్రకు మరో వరం!

- తరలివస్తున్న భారీ ఔషధ తయారీ కంపెనీ
- రాంబిల్లి సెజ్‌లో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ ఏర్పాటు
- నేడు మంత్రి లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన
- రూ.2,300 కోట్ల పెట్టుబడి.. 1,750 మందికి ఉద్యోగాల కల్పన



అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అనేక ఐటీ, ఫార్మా కంపెనీల రాకతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ రానుంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని ఇండస్ట్రియల్ పార్క్‌లో ప్రముఖ ఫార్మా సంస్థ బ్లూ జెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్ పరిశ్రమకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ నేటి ఉదయం 10.30కు శంకుస్థాపన చేస్తారు. అనంతరం.. మధ్యాహ్నం 12.20కి సీతపాలెంవద్ద ఏర్పాటుచేసిన వేదికపై సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్‌తో సమావేశమవుతారు. ఇదిలావుంటే, రాంబిల్లి సెజ్‌లో బ్లూ జెట్ పరిశ్రమ ఫార్మాస్యూటికల్, ఇంటర్మీడియట్, కాంట్రాక్ట్ డెవలప్ మెంట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుంది. మహారాష్ట్రలో ప్రధాన కార్యాలయం కలిగి ఉన్న బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్.. శాస్త్ర ఆధారిత ప్రత్యేక ఔషధ, ఆరోగ్య సంరక్షణ పదార్థాల రంగంలో ప్రఖ్యాత సంస్థగా పేరుగడించింది.

### రూ.2,300 కోట్ల పెట్టుబడి.. 1,750మందికి ఉద్యోగాల కల్పన

జాతీయస్థాయిలో గుర్తింపువున్న బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం, జడ్.చింతువ రెవెన్యూ పరిధి సీతపాలెంవద్ద సెజ్‌లో రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48ఎకరాలను కేటాయించింది. ఎకరా రూ.40 లక్షలకు కేటాయించడంతోపాటు అదనపు ప్రోత్సహకాలు మంజూరు చేసింది. రూ.2,300 కోట్ల పెట్టుబడితో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమను దశలవారీగా అభివృద్ధి చేయనున్నారు. 2028-29 ఆర్థిక సంవత్సరానికి సంస్థ తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ద్వారా 1,750 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయి. ఈ పెట్టుబడి స్థానిక పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించి, రాష్ట్రాన్ని అధునాతన ఫార్మాస్యూటికల్ తయారీకి కీలక గమ్యస్థానంగా మార్చడంలో దోహదపడనుంది.





*బాలీవుడ్ దిగ్గజ నటుడు సంజయ్‌దత్‌ను ముంబయిలో కలవడం ఆనందంగా ఉంది. కొత్త ఫిల్మ్ సిటీ సృష్టించే అవకాశాలు, సినిమా షూటింగుల కోసం సింగిల్ విండో ప్రక్రియను అర్థం చేసుకోవడానికి ఆయనతో గడిపిన విలువైన సమయాన్ని వినియోగించాను. దత్‌ను కలిసి మాట్లాడిన తరువాత.. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగుల పర్యావరణ వ్యవస్థను ఆవిష్కరించాలన్న ఆకాంక్ష మరింత పెరిగింది. అలాంటి అవకాశం కోసం నేను ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా.*

*- నారా లోకేష్, విద్య, ఐటీ మంత్రి*

## శ్రీసిటీకి ప్రొటీరియల్!

## ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న మరో కీలక సంస్థ

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌కు మరో కీలక సంస్థ రానుంది. అమెరికా-జపాన్ సంయుక్త సంస్థ ప్రొటీరియల్.. తిరుపతి జిల్లా శ్రీసిటీలో ఎలక్ట్రికల్ స్టీల్ సిటీ కర్మాగారం ఏర్పాటు చేయనుంది. మెట్స్ ఇండియా పేరుతో దీన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. అల్లాయ్ రిబ్బన్‌ను ఇది ఉత్పత్తి చేయనుంది. ఈ సంస్థ తొలి దశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. 200మందికి నేరుగా ఉద్యోగాలు కల్పించనున్నారు. 2026 అక్టోబర్ నుంచి సంస్థ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్టు సీఈవో శాన్‌స్టాక్ తెలిపారు. అధునాతన జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్లాంట్‌లో వినియోగిస్తామని ప్రొటీరియల్ సంస్థ తెలిపింది. తొలిదశలో ఏడాదికి 30వేల టన్నుల సామర్థ్యంతో ఇది పనిచేయనుంది. ప్లాంట్‌లో పనిచేసేందుకు స్థానిక యువతకు ఎక్కువ అవకాశం కల్పిస్తామని పేర్కొంది. దీనికి అనుగుణంగా పలువురిని ఎంపికచేసి వారికి జపాన్‌లో శిక్షణ ఇస్తామని వెల్లడించింది.





# విశాఖ చేరిన లోకేష్


విశాఖపట్నం (చైతన్య రథం): ముంబయిలో ఏబీపీ నెట్‌వర్క్ ఆధ్వర్యాన ‘ఐడియాస్ ఆఫ్ ఇండియా –2026’ పేరిట నిర్వహించిన సదస్సుకు హాజరైన మంత్రి నారా లోకేష్.. కార్యక్రమం పూర్తి చేసుకుని శుక్రవారం రాత్రి విశాఖపట్నం చేరుకున్నారు. లోకేష్‌కు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. విమానాశ్రయంలోనే తనను కలవడానికి వచ్చిన కార్యకర్తలు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్.. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.























# సభను అడ్డుకోవడం..
# ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

- మండలి చైర్మన్ పదవిపై గౌరవముందన్న మంత్రి అచ్చెన్న
- తిరుమల లడ్డూ అంశంపై కూటమి సభ్యులంతా చర్చకు సిద్ధం
- ఆరోపణలు కాదు... ఆధారాలతో చర్చకు రండి.
- ఎన్ని రోజుల చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- సభా గౌరవం కాపాడాలి... అడ్డంకులు సృష్టించొద్దు
- వైసీపీ తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం



అమరావతి (చైతన్య రథం): ఏపీ శాసన మండలిలో ఇటీవలి పరిణామాలపై వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. శాసన మండలి చైర్మన్ పదవిపై కూటమి సభ్యులకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, సభ నిర్వహణకు అంతరాయం కలిగించే వైసీపీ సభ్యుల చర్యలను ఖండించారు. కల్తీ నెయ్యి మరియు తిరుమల లడ్డూ అంశాలపై చర్చ విషయంలో మండలిలో గందరగోళం నెలకొనడం దురదృష్టకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవడం బాధాకరమన్నారు. బీఏసీ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. "సభలో మేము లేనివి మాట్లాడలేదు. ఉన్న విషయాలనే ప్రస్తావిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇవ్వకపోయినా, బీఏసీలో ఒప్పుకున్న అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. తిరుమల లడ్డూ అంశంపై మార్చి 4, 5, 6, 7 తేదీల్లో ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని మంత్రి ప్రకటించారు. చర్చ జరిగితే నిజాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్షం సభకు అంతరాయం కలిగిస్తోందని మంత్రి విమర్శించారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తి చర్చకు ముందుకు రాకపోవడం ప్రతిపక్ష సభ్యుల అసమర్థతకు నిదర్శనమని ఘాటుగా వ్యాఖ్యానించారు. సభను సజావుగా నడవనీయకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. కూటమి సభ్యులంతా చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఫలించవని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మంత్రి అచ్చెన్న వ్యాఖ్యానించారు.

## హాస్టల్ విద్యార్థులను కన్నబిడ్డల్లా ఆదరించండి

### బీసీ హాస్టళ్లు, గురుకులాల సిబ్బందికి మంత్రి సవిత ఆదేశం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాళ్లను కన్నబిడ్డల్లా ఆదరించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖల మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పరీక్షల నేపథ్యంలో హాస్టళ్లలో తరుచూ వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. చిన్నపాటి ఆరోగ్య సమస్య తలెత్తినా తక్షణమే ఆ విద్యార్థులను మెరుగైన వైద్య సేవల నిమిత్తం సమీపంలోని ప్రభుత్వాసుపత్రులకు తరలించాలన్నారు. శ్రీకాకుళం రేళ్ల వీధి బీసీ హాస్టల్‌లో డయేరియా కలకలం నేపథ్యంలో మంత్రి సవిత శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విభిన్నమైన వాతావరణ పరిస్థితులున్నాయన్నారు. వర్షాలు, చలి, వేడి... ఇలా భిన్నమైన వాతావరణ పరిస్థితులతో విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే ప్రమాదముందన్నారు. టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కావడంతో విద్యార్థులను కనిపెట్టుకుని ఉండాలన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో తరుచూ వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో చిన్నపాటి అనారోగ్య లక్షణాలు కనిపించినా తక్షణం వారిని సమీప ప్రభుత్వాసుపత్రులకు తరలించాలన్నారు. బయటి ఆహారాన్ని హాస్టళ్లలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దన్నారు. హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులను కన్నబిడ్డల్లా ఆదరించాలని డీబీసీడబ్ల్యువోలు, వార్డెన్‌లను మంత్రి సవిత ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

**శ్రీకాకుళం బీసీ హాస్టల్‌లో డయేరియా కలకలంపై ఆరా**

శ్రీకాకుళం రేళ్ల బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు డయేరియా సోకడంపై మంత్రి సవిత ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి డీబీసీడబ్ల్యువో అనురాధ, డీఎంహెచ్‌వో అనితను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నలుగురు విద్యార్థులు కోలుకున్నారని, వారిలో ముగ్గురిని ఇప్పటికే డిశ్చార్జి చేశారని మంత్రికి డీబీసీడబ్ల్యువో వివరించారు. మరో విద్యార్థి కూడా కోలుకున్నాడన్నారు. మంత్రి సవిత స్పందిస్తూ...రేళ్ల బీసీ హాస్టల్‌లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలన్నారు. మిగిలిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తాజా ఆహారం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే విద్యార్థులకు ఇవ్వాలన్నారు. బీసీ హాస్టల్‌లో నీరు నిల్వ ఉండనీయొద్దని మంత్రి సవిత స్పష్టం చేశారు.




## స్టీల్‌బ్రిడ్జి పనులు పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి (చైతన్య రథం): ఉండవల్లిలోని స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. సీడ్ యాక్సిస్ రోడ్డును పాత గుంటూరు హైవేకు కలిపేలా ప్రభుత్వం స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపడుతోంది. ఈ పనులను పరిశీలించిన మంత్రి.. కాంక్రీట్ పిల్లర్లపై స్టీల్ గడ్డర్ల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. మొత్తం 88 గడ్డర్లకుగానూ 20 గడ్డర్లు పూర్తయ్యాయని ఇంజినీర్లు తెలిపారు. స్టీల్ బ్రిడ్జ్ త్వరగా పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి నారాయణ వారికి సూచించారు.

## చర్చకు నిలువలేక.. రచ్చకు దిగిన వైసీపీ

### తిరుమల లడ్డూ అంశంపై మండలిలో గందరగోళం

అమరావతి (చైతన్య రథం): తిరుమల లడ్డూ అంశంపై జరిగిన వాగ్వాదాలతో ఏపీ శాసనమండలి ప్రారంభమైన కొద్ది సేపటికే వాయిదా పడింది. మండలి ప్రారంభమైన తర్వాత నిన్నటి ఘటనలపై చైర్మన్ మాట్లాడారు. తర్వాత స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు.. తిరుమల లడ్డూ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. అనంతరం సభా కార్యకలాపాలను ప్రారంభించిన చైర్మన్.. తిరుమల లడ్డూ అంశంపై వైకాపా సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించి ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగడంతో మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. వైకాపా ఆందోళన కొనసాగించడంతో సభను చైర్మన్ కొద్దిసేపు వాయిదా వేశారు.

## రాష్ట్రానికి త్వరలో రూ.20లక్షల కోట్ల పెట్టుబడులు

**- మంత్రి టీజీ భరత్ వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): 'డిసెంబర్ 11న ఆర్‌బీఐ విడుదల చేసిన "హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" రిపోర్ట్‌ను వైసీపీ సభ్యులు సరిగ్గా హోంవర్క్ చేయకుండా తమకు అనుకూలంగా ఉందని భావించి ప్రస్తావించారన్నారు. కానీ వాస్తవాలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు. 450 పేజీల రిపోర్ట్‌ను వివరంగా అధ్యయనం చేసిన తర్వాత కీలక వాస్తవాలు బయటపడ్డాయని భరత్ వెల్లడించారు. 2019-20లో ఆంధ్రప్రదేశ్‌లో 16,924 పరిశ్రమలు ఉండగా 2023-24 నాటికి కేవలం 16,011కు తగ్గిపోయాయన్నారు. అదే కాలంలో ఇతర రాష్ట్రాల పారిశ్రామిక వృద్ధి గణనీయంగా ఉందని మంత్రి వెల్లడించారు:

ఇతర రాష్ట్రాలన్నీ పారిశ్రామిక వృద్ధిని సాధించగా ఆంధ్రప్రదేశ్ మాత్రం క్షీణత చూడడం బాధాకరమని భరత్ అన్నారు. వైసీపీ సభ్యులు 2019-24 కాలం ఫెంటాస్టిక్ అని చెప్పడం సెల్ఫ్‌గోల్ వేసుకోవడమేనని అని వ్యంగ్యంగా అన్నారు.

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిందని మంత్రి తెలిపారు. ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన 20 లక్షల ఉద్యోగాలను సృష్టించడానికి ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రత్యేక జీఓఎం ఏర్పాటు చేశామని, పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్, క్యాబినెట్ క్లియరెన్స్ పొందిన ప్రాజెక్టులతో సహా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన వెల్లడించారు.

ఫోర్బ్స్ డేటా ప్రకారం ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ 2025 వరకు తొమ్మిది నెలల్లో రూ.ఒక కోటి పైబడిన పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ 25.3% తో అగ్రస్థానంలో నిలిచిందని టీజీ భరత్ గర్వంగా తెలిపారు:

ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టు పునాది వేడుకను వచ్చే నెలలో నిర్వహించనున్నామని,భారత్ పెట్రోలియం ప్రాజెక్టు 2024లోనే ఖరారైందని, పిసిబిఎల్ కంపెనీ 2019-24 కాలంలో కర్ణాటకకు వెళ్లిపోయి ఇప్పుడు చంద్రబాబు నాయుడు తిరిగి రావడంతో ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వస్తున్నారని, ప్రీమియర్ ఇంజనీరింగ్ కంపెనీ రూ.50,000 కోట్ల మార్కెట్ క్యాప్‌తో తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌కు మారిందని మంత్రి వెల్లడించారు.



# 'ఉత్తరాంధ్ర సుజల స్రవంతి'కి రూ.600 కోట్లు



- **జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి నీళ్లు**
- **ప్రాధాన్యక్రమంలో మిగిలిన ప్రాజెక్టుల పూర్తికి కృషి**
- **అసెంబ్లీలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల**

అమరావతి (చైతన్యరథం): ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి ఈ ఏడాది బడ్జెట్లో రూ.600 కోట్లు కేటాయించినట్టు రాష్ట్ర జలనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ సమాధానం చెప్పారు. ఈ మొత్తంలో 500 కోట్లు పనులకు, మరో 100 కోట్లు భూసేకరణకు కేటాయించామన్నారు. సుజల స్రవంతితో పాటు ఉత్తరాంధ్రలో ప్రాధాన్యక్రమంలో మరో 11 ప్రాజెక్టులను గుర్తించి వాటికి మరో 460 కోట్లు కేటాయించినట్టు రామానాయుడు వివరించారు.

2014-19లో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని... ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని స్పష్టం చేశారు. 63.20 టీఎంసీల నీటితో 8లక్షల ఎకరాలకు సాగునీరు, 30లక్షల మంది ప్రజలకు తాగునీటితో పాటు, విశాఖ పారిశ్రామిక అవసరాలకు నీరందించేలా సుజల స్రవంతికి రూపకల్పన చేశామన్నారు. ఫేజ్-1లో రూ.2022 కోట్లు, ఫేజ్-2లో రూ.4210కోట్లతో పనులు చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాధాన్యతను గుర్తించి కూటమి ప్రభుత్వం పనులను ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకువెళుతోందన్నారు. ఉత్తరాంధ్ర సస్యశ్యామలం అవ్వాలంటే పోలవరం ఎడమ ప్రధాన కాలువ కీలక మైనదని చెప్పారు. ఇంత కీలకమైన ఎడమ కాలువ పనులకు 2014-19లో టీడీపీ ప్రభుత్వం చేసిన పనులు తప్ప, గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి ఖర్చు గానీ, తట్ట మట్టి గానీ, అరబస్తా సిమెంట్ పని గానీ చేయలేదని రామానాయుడు విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో 63కోట్లు మాత్రమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో పెట్టారన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.1209 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. 2026 జూన్ నాటికి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అనకాపల్లి వరకు నీళ్లు తీసుకెళ్లేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు చేస్తున్నామని మంత్రి రామానాయుడు చెప్పారు.

# రైతులకు ఉచిత విద్యుత్ కోసం రూ.13,722 కోట్ల ఖర్చు చేస్తున్నాం



- **లక్ష పది వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశాం**
- **పామాయిల్ పంట విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించడం కోసం కూటమి ప్రభుత్వం రూ.13,722 కోట్లు ఖర్చు చేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రైతుల కోసం ఇప్పటివరకు లక్షా పదివేలు అగ్రికల్చర్ కనెక్షన్లు మంజూరు చేసినట్టు తెలిపారువి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, పామాయిల్ తోటల్లో విద్యుత్ లైన్ల వలన జరిగే ప్రమాదాలపై సభ్యుడు మద్దిపాటి వెంకటరాజు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. గోపాలపురం నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 177 ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశామన్నారు. వ్యవసాయ సీజన్ కావడంతో పంపిణీ కొంచెం ఆలస్యమైందని, మిగిలిన ట్రాన్స్‌ఫార్మ ర్లను త్వరలోనే అందజేస్తామని తెలిపారు.

పామాయిల్ తోటల్లో గెలలను కోసేప్పుడు కవర్డ్ ఫైబర్ ఇన్ ఫోర్స్డ్ ప్లాస్టిక్ పోల్స్‌ను వినియోగిస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చని అసెంబ్లీలో మంత్రి రవి కుమార్ స్పష్టం చేశారు. పామాయిల్ పంట విస్తరణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పామాయిల్ రైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. పామాయిల్ కోతలు కోసేప్పుడు ఇనుప పోల్స్ వాడడంతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఇనుప పోల్స్ వాడకుండా, రూ.5వేలు విలువైన కవర్డ్ ఫైబర్ ప్లాస్టిక్ పోల్స్‌ను రైతు కూలీలతో వాడించి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే చాలా ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. ఇనుప పోల్స్‌తో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా పామాయిల్ కోతలు కోయడం వల్లే ప్రమాదాలు జరిగి కూలీలు చనిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పామాయిల్ రైతులకు సంబంధించి ఎమ్మెల్యేలు కూడా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ ప్రక్రియ ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధులను బట్టి చర్యలు చేపడతామన్నారు. కొన్ని ఇళ్లపై నుంచి విద్యుత్ లైన్లు వెళ్తున్నాయని, వాటిపైనా దృష్టి సారిస్తున్నమన్నారు. అదే విధంగా కొంతమంది పవర్ లైన్ల కింద ఇళ్లు కట్టుకుంటున్నారని, వాటి వల్ల కూడా ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలిపారు. పామాయిల్ తోటల్లో పవర్ లైన్ల కింద ఖాళీ వదిలి పంటలు వేసుకోవాలని మంత్రి సూచించారు. ఆ ప్రాంతాల్లో పది మీటర్లు పెరిగిన పామాయిల్ చెట్ల నుంచి పంట కోసేటప్పుడు ఇనుప పోల్స్ విద్యుత్ లైన్లకు తగిలి ప్రమాదాలు జరిగి కూలీలు చనిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల ఎదురయ్యే ప్రమాదాల నివారణకు కూడా తగు చర్యలు చేపడుతున్నామని మంత్రి వివరించారు.

# అంగన్వాడీల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రకటించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన సుపోషణ్ అభియాన్'లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందని, ఇది అంగన్వాడీ కార్యకర్తలు ఆయాల కృషి వల్లే సాధ్యమైందని ఆమె కొనియాడారు. కంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'సుపోషణ్ అభియాన్' ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. రాష్ట్రంలోని 20 జిల్లాల నుంచి మొత్తం 76 పంచాయతీలు జాతీయ స్థాయి అవార్డులకు ఎంపిక య్యాయన్నారు. అత్యధిక అవార్డులు తూర్పు గోదావరి జిల్లా (11 పంచాయతీలు), అత్యల్ప అవార్డులు ఎన్టీఆర్ తిరుపతి జిల్లాలు (ఒక్కొక్కటి)... ఎంపికైన ప్రతి పంచాయతీకి రూ.లక్ష నగదు బహుమతి అందజేస్తామని మంత్రి తెలిపారు.

ఈ నిధులను అంగన్వాడీ పోషణ కార్యక్రమాలకు రూ.50 వేలు, అంగన్వాడీ ఆయాలకు రూ.25 వేలు, కమ్యూనిటీ ఆర్గనైజేషన్‌కు రూ.25వేలు వినియోగిస్తారని తెలిపారు. గతంలో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు 70 శాతం ఉండగా, ప్రస్తుత ప్రభుత్వ కృషితో అది 96 శాతానికి చేరిందని మంత్రి తెలిపారు. ఈ విషయంలో కూడా ఏపీ జాతీయ స్థాయిలో నెంబర్ వన్ స్థానంలో ఉందని ఆమె పేర్కొన్నారు.




అంగన్వాడీ కార్యకర్తల పది ప్రధాన డిమాండ్లలో తొమ్మిది డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిందని మంత్రి స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడు సార్లు జీతాలు పెంచారని, ఒకేసారి 7 వేలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం కేవలం 1,000 పెంచి మోసం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు 40 రోజులు ధర్నా చేసిన కనీసం పట్టించుకున్న నాధుడే లేరని గుర్తు చేశారు. ప్రస్తుతం అంగన్వాడీ టీచర్ల జీతం 11,500గా ఉందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 55,745 అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, సూపర్వైజర్లకు 75 కోట్లతో 5జీ మొబైల్ ఫోన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. 15 యాప్‌ల గందరగోళాన్ని తొలగించి 'సింగిల్ యాప్' విధానాన్ని అమలులోకి తీసుకొచ్చామన్నారు.

కొత్త యూనిఫారాలు, ప్లే మెటీరియల్, టీవీలు, టాయిలెట్లు, ఆర్వో ప్లాంట్లు, వంట కోసం అధునాతన స్టవ్‌లు, పాత్రలను ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు.

సిబ్బందికి 15 రోజులు వేసవి సెలవులు ఇస్తున్నామని, దానిని 30 రోజులకు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. రిటైర్మెంట్ గ్రాట్యుటీని టీచర్లకు 1.8 లక్షల నుంచి 2 లక్షల వరకు, ఆయాలకు 1.1 లక్షల నుంచి 1.3 లక్షల వరకు పెంచినట్టు వెల్లడించారు.

జీతాల పెంపు కోసం ఆందోళన చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి కోరారు. ఏప్రిల్ 2న న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక 'భారత్ మండపం'లో జరిగే జాతీయ 'సుపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్' సత్కార వేడుకలో విజేత పంచాయతీల ప్రతినిధులను సత్కరిస్తారన్నారు. రాష్ట్రం తరపున వెళ్లే బృందంలో అంగన్వాడీ వర్కర్లు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు/హెడ్‌లు, అత్యుత్తమ పనితీరు కనబరిచిన చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి (సీడీపీవో) పాల్గొంటారని చెప్పారు.

# పుట్టుకలమర్రి వద్ద రోడ్డు ప్రమాదం

**108 సేవల తక్షణ స్పందనతో క్షతగాత్రులకు ప్రాణ రక్షణ**




కర్నూలు (చైతన్యరథం): కర్నూలు జిల్లాలో పుట్టుకలమర్రి సమీపంలో బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో 20 మంది కూలీలు గాయపడిన విషయం తెలిసిందే. మొక్కజొన్న పంట కోత పనుల కోసం నలకదొడ్డికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని అత్యవసరంగా సమీప ఆసుపత్రులకు తరలించారు.

ప్రమాద సమాచారం అందిన వెంటనే 108 అత్యవసర వైద్య సేవలు అత్యంత వేగంగా స్పందించాయి. సంఘటనాస్థలానికి తక్షణం చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి "గోల్డెన్ అవర్"లోనే ఆసుపత్రులకు తరలించారు. సమన్వయంతో పనిచేసిన జుమీలు, డ్రైవర్లు అప్రమత్తతతో వ్యవహరించడం వల్ల మరింత ప్రమాదం తప్పింది. అంబులెన్స్ సిబ్బంది వేగవంతమైన సమన్వయం, వైద్యపరమైన నైపుణ్యం కారణంగా పరిస్థితిని సమర్థంగా నియంత్రించగలిగారు. గ్రామీణ ప్రాంతం అయినప్పటికీ స్పందనలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టడం 108 సేవల సమర్థతను మరోసారి రుజువు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. గాయపడిన వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

చైతన్యరథం

## మత్స్యకార వర్గాల అభివృద్ధి లక్ష్యంగా

# కలిసి పనిచేద్దాం

- మత్స్యకారులు వేటకు మాత్రమే పరిమితమవుతున్నారు
- ప్రభుత్వ పథకాల సద్వినియోగంలో వెనుకబడ్డాం
- ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తమదైన పాత్ర పోషించాలి
- సంప్రదాయ మత్స్యకార సంఘాల సమాఖ్య సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఉన్న మత్స్యకా ర వర్గాలన్నీ ఏకతాటిపైకి వచ్చి కలిసి పనిచేసినప్పుడే అభివృద్ధి దిశగా అడుగులు వేయగలమని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడలోని బసవ పున్నయ్య మెమోరియల్ హాల్లో జరిగిన సంప్రదాయ మత్స్యకార సంఘాల సమాఖ్య రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాల వారీగా కార్యవర్గాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుందా మన్నారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నడకుదిటి నరసింహారావు మత్స్యకారులందరినీ ఏకం చేయడం లక్ష్యంగా 2017లో ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు. గతంలో నరసింహారావు మంత్రిగా ఉన్న సమయంలోనే మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ, ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్, వేట నిషేధ సమయంలో భృతి అమలు చేశారు. అదే సమయంలో మత్స్యకారుల కోసం బందరు హార్బర్‌కు శంకుస్థాపన చేశారు. వారి కృషికి గౌరవంగా బందరు హార్బర్‌కు నడకుదిటి నరసింహారావు పేరు పెడుతూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందన్నారు. త్వరలోనే అక్కడ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకుంటున్నామని చెప్పారు.

'మన లక్ష్యం మన వర్గాల అభివృద్ధి, జిల్లాల వారీగా మత్స్యకారుల వివరాలను సేకరించి, వారి సమస్యలను తెలుసుకుని బలోపేతానికి చర్యలు తీసుకోవాలి. అవసరమైతే సంఘం తరఫున సభ్యత్వం ఇచ్చి, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుద్దాం. ఏం జరిగినా మేమున్నాం అనే నమ్మకం కలిగిద్దాం. మత్స్యకార వర్గాల జనాభా ఇంత భారీగా ఉన్నప్పటికీ.. ఉద్యోగాలు, రాజకీయాల్లో మన స్థానం ఎంత? మన పిల్లలకు ఉచితంగా శిక్షణ అందించే ఏర్పాటు చేద్దాం. పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలనే కోరిక ఉన్న వారికి ప్రభుత్వం నుంచి అందే తోడ్పాటుకు దారి చూపిద్దాం. కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ మనం వినియోగించుకోలేక పోతున్నాన్నామన్నారు.

ఫిష్ సీడ్ తయారీలో మత్స్యకార వర్గాల వారిలో ఎంత మంది ఉన్నారు? ఫిష్ ప్రాసెసింగ్ రంగంలో ఎంతమంది స్థిరపడ్డారు? మనకు అపారమైన అవకాశాలు ఉన్నప్పటికీ మనం సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం. ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికీ వివరిద్దాం. సబ్సిడీలు అందేలా సహకారం అందిద్దాం. అప్పుడే అందరం ఎదుగుతామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## 'ఆప్కో'కు స్కోచ్ అవార్డు

**- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి**



అమరావతి (చైతన్యరథం): 'రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. తాజాగా మరో కేంద్ర ప్రభుత్వ అవార్డు ఆప్కో సొంతమైంది. ఆప్కోలో చేపట్టిన డిజిటలైజేషన్‌ను అభినందిస్తూ స్కోచ్ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది' అని రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ వస్తోందన్నారు. నేతన్నలకు వ్యక్తిగతంలో ఆర్థిక భరోసా కలిగించేలా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు వారికి 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు ఒప్పందాలు సైతం చేసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచే లక్ష్యంతో ఆప్కోను బలోపేతం చేస్తున్నామన్నారు. ఆప్కోలో డిజిటలైజేషన్ చేపట్టామన్నారు. ఫోన్ పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖ ఆధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి సాంకేతికతను ప్రవేశపెట్టామన్నారు. ఈ-కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఆప్కో చేపట్టిన సంస్కరణలతో చేనేత అమ్మకాలు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన డిజిటలైజేషన్‌కు కేంద్ర ప్రభుత్వం 'స్కోచ్' అవార్డు ప్రకటించిందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఈ ఏడాది ఏపీకి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించిందన్నారు. ఈ అవార్డు సాధన వెనుక సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి ఉందని కొనియాడారు.

## మానవత్వం చాటిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



పోతవరం (చైతన్యరథం): పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట-కోటప్పకొండ వెళ్లే మార్గంలో పోతవరం దగ్గర ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. దీంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో ఆ మార్గంలో బనగానపల్లె వెళ్తున్న మంత్రి తన కారును ఆపి క్షతగాత్రుడిని పరామర్శించారు. ఫస్ట్ ఎయిడ్ అందించిన అనంతరం అంబులెన్స్‌లో హాస్పిటల్‌కి తరలించారు. బాధితుడికి మెరుగైన వైద్య సహాయం అందించాలని స్థానిక అధికారులకు సూచించారు. కాన్వాయ్ ఆపి మానవత్వంతో మంత్రి స్పందించిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా

# 'నంది నాటకోత్సవాలు' నిర్వహించాలి

- క్రియేటివ్ ఎకానమీ ద్వారా ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలి
- రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు కసరత్తు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించేలా పర్యాటక, చలనచిత్ర అభివృద్ధి సంస్థ, డిజిటల్ కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేయాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. శుక్రవారం ఆయన వెలగపూడి సచివాలయంలోని తన చాంబర్‌లో ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథన్, అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష ర్వహించారు.

రాష్ట్ర ప్రతిష్టను చాటి చెప్పే నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు, టీవీ, థియేటర్ అవార్డులు, కందుకూరి పురస్కారాలను త్వరలోనే నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి జ్యూరీ ఏర్పాటు, వేదికలు, తేదీలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి తదుపరి సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఏపీలో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించేలా నూతన ఫిల్మ్ పాలసీ తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. షూటింగ్ జరుపుకునే చిత్రాల్లో ఆయా పర్యాటక ప్రాంతాల పేర్లను తెరపై ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీ-రికార్డింగ్ స్టూడియోల ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఒక ప్రత్యేక డేటా బ్యాంక్ రూపొందించాలని అధికారుల ను ఆదేశించారు. రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటు విషయమై ఇప్పటికే పలు దఫాలు కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. యానిమేషన్, డిజిటల్ మీడియా, ఓటీటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాలిటీ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించుకుని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఇందుకోసం త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఒక భారీ వర్క్‌షాప్ నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఎఫ్‌డీసీ ద్వారా ఫిల్మ్స్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎఫ్‌డీసీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్, మేనేజర్ చల్లా శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా అభివృద్ధిపై మంత్రి కొలుసు స్పెషల్ ఫోకస్



బాపట్ల (చైతన్యరథం): బాపట్ల జిల్లా అభివృద్ధిపై ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సచివాలయంలోని తమ కార్యాలయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతోందని కలెక్టర్ వివరించారు. రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు.

జిల్లాలో టూరిజం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించడాన్ని ప్రధాన అంశంగా చర్చించారు. నల్లమడ డ్రెయిన్ ఆధునీకరణ ప్రతిపాదనపై విస్తృతంగా చర్చించారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ నెలకొల్పేందుకు ప్రయత్నం చేయాలని నిర్ణయించారు. జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి 167(ఎ) పనుల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. జాతీయ రహదారి 167(ఎ) పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే పూర్తికానున్నాయని వివరించారు. గుంటూరు, నారాకోడూరు, తెనాలి, చందోలు, నిజాంపట్నం పోర్టుకు సంబంధించిన రోడ్డు డీపీఆర్ దశలో ఉందని అధికారులు వివరించారు. రూ.180కోట్లతో రైల్వే బ్రిడ్జి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మెడికల్ అండ్ హెల్త్, ఎడ్యుకేషన్ శాఖలకు సంబంధించి జిల్లాలో పురోగతి అంశాలపై మంత్రి చర్చించారు. శాంతి భద్రతలపై ఎస్పీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని, నేరస్తులపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశ్న నరేంద్రవర్మ, నక్కా ఆనంద్‌బాబు, ఎం.మాలకొండయ్య, కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

చైతన్యరథం

# లోటు బడ్జెట్ ఉన్నా..
# సంక్షేమానికి నిధుల కొరత లేదు

**పట్టణాలకు ధీటుగా గ్రామాభివృద్ధిపై దృష్టి - మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి**




ఏలూరు/ ఆగిరిపల్లి, (చైతన్య రథం): ఆగిరిపల్లి మండలం కొత్త ఈదరలో శుక్రవారం రూ9.31 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను రాష్ట్ర గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి నిర్వహించారు. ఇందులో భాగంగా ఆగిరిపల్లి మండలం మల్లిబోయినపల్లి -కొత్త ఈదర వరకు రూ3.70 కోట్లు వ్యయంతో కొత్తగా నిర్మించిన బీటి రోడ్‌ను ప్రారంభించారు. రూ1.25 కోట్లతో నిర్మించనున్న సీసీ, బిటి రోడ్డు పనులకు, రూ4కోట్లతో నిర్మించనున్న రావిచెర్ల -కొత్త ఈదర ఆర్ అండ్ బి రహదారి పనులకు, రూ.36 లక్షలతో నిర్మించనున్న ఆయుష్మాన్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ పనులకు మంత్రి కొలుసు పార్థసారథి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. గ్రామీణప్రాంత ప్రజలు ఎటువంటి అసౌకర్యాలకు లోనుకాకుండా ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఇందులో భాగంగా రహదారుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే కాదు, 48 గంటల్లో సొమ్మును రైతు ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో హెక్టారుకు ఇన్పుట్ సబ్సిడీ రూ.20 వేల ఇస్తే.. గత ప్రభుత్వం రూ.16 వేలకు తగ్గించిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి హెక్టరుకు ఇన్పుట్ సబ్సిడీ రూ.25 వేలకు పెంచామన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు బకాయిలు పెట్టిన రూ.1650 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతులకు ఆధునిక యంత్రాలు ఒకటి కూడా అందించలేక పోయారని.. కనీసం బరకం ముక్క కూడా ఇవ్వలేక పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని, వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**11సీట్లకే పరిమితం చేసినా..**

# జగన్‌లో మార్పు లేదు!

- **దిగజారుడు రాజకీయాలనే ఆశ్రయిస్తున్నాడు..**
- **టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఎద్దేవా**



మంగళగిరి (చైతన్య రథం): 2024 ఎన్నికల్లో ప్రజలు ఘోరంగా ఓడించి 11సీట్లకే పరిమితం చేసినా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిలో మార్పులేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. అధికారం పోవడంతో జగన్ తీవ్రమైన ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారని, అడ్డదారుల్లోనైనా అధికారం అందుకోవాలని అంగలారుస్తున్నారని దుయ్యబట్టారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ.. "చంద్రబాబు వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం వెనుక కుట్ర దాగి ఉంది. జగన్మోహన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి, ఆయన కుమారుడు భార్గవరెడ్డి కలిసి ఈ 'క్రిమినల్ కాన్స్పిరసీ'కి తెరలేపారు. ఈ కుట్రలో భాగంగానే 'ఎప్‌స్టీన్ ఫైల్స్' తరహాలో చంద్రబాబు పేరును అప్రతిష్ట పాలు చేసేలా దారుణమైన పోస్టును సృష్టించారు' అని ఆరోపించారు. దామురెడ్డి అనే వ్యక్తి ద్వారా సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్‌ను సర్క్యులేట్ చేస్తున్నారు. అందులో చంద్రబాబు ఫోటోనుపెట్టి, అది ఏదో ఎఫ్‌బీఐ క్లాసిఫైడ్, కాన్ఫిడెన్షియల్ డాక్యుమెంట్ అన్నట్లుగా చిత్రీకరించడం అత్యంత దుర్మార్గమన్నారు. అసలు ఉనికిలోలేని ఒక తప్పుడు కేసు నంబర్‌ను సృష్టించి, చంద్రబాబును 'హైప్రొఫైల్ అనుమానితుడి'గా చూపించే ప్రయత్నం చేశారు. ఇది కేవలం ఒక పోస్ట్ మాత్రమే కాదు, వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ఒక నాయకుడి ఔన్నత్యాన్ని తగ్గించాలని చూస్తున్న క్రిమినల్ కాన్స్పిరసీ. దామురెడ్డి అనే వ్యక్తి ద్వారా అత్యంత జుగుప్సాకరమైన పోస్టులు పెట్టించి, సమాజంలో కులాలు, మతాలు, పార్టీలమధ్య వైషమ్యాలు రేకెత్తించాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి, అలజడి సృష్టించడమే వీరి ఏకైక లక్ష్యం. పరస్త్రీలను గౌరవించడంలో చంద్రబాబు సంస్కారం ఎలాంటిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఆయనమీద ఇటువంటి అశ్లీలమైన, అసభ్యకరమైన ఆరోపణలు చేయడమంటే సూర్యుడి మీద ఉమ్మి వేయడమే. ఆ ఉమ్మి తిరిగి మీ ముఖంమీదే పడుతుందని జగన్మోహన్‌రెడ్డిని హెచ్చరించారు. చంద్రబాబుపై అశ్లీలమైన, అనైతికమైన పోస్టులు పెట్టడం నీతిమాలిన కుక్కలు చేసే పనికంటే హీనంగా ఉంది. అసలు ఇటువంటి దరిద్రపు పోస్టులను ప్రజలు నమ్ముతారని ఎలా అనుకుంటున్నారు? జగన్.. ఇప్పటికైనా మీ పంథా మార్చుకోండి. ప్రజల ఆమోదం పొందడం నేర్చుకోండి. దీనిపై మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చిరాంప్రసాద్, వంశీలతో కలసి సీఐడీ డీజీకి ఫిర్యాదు చేశాం. మేము ఇచ్చిన పోస్ట్ కాపీలు చూసి సీఐడీ డిజీ కూడా దిగ్భ్రాంతి చెందారు. వైకాపా వాళ్ళు ఇంత నీచంగా మాట్లాడతారా?" అని ఆశ్చర్యపోయారు. అంబటి రాంబాబులాంటి వాళ్ల వాడే బూతు పురాణానికి కొనసాగింపే ఈ సోషల్ మీడియా దాడులు. ఈ నీచమైన పోస్టుల వెనుక జగన్మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కొడుకు సజ్జల భార్గవరెడ్డిల హస్తం ఉంది. ఇది స్పష్టమైన 'క్రిమినల్ కాన్స్పిరసీ'. వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచి, రాష్ట్రంలో అలజడి సృష్టించి, తద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని వీరు ప్లాన్ చేశారు. దామురెడ్డి అనే వ్యక్తికి, సజ్జల భార్గవ రెడ్డికి ఉన్న సంబంధాలు, వారిద్దరి మధ్య జరిగిన సంభాషణలపై కూలంకషంగా దర్యాప్తు చేయాలని కోరాం. నిందితులు ఎంతటివారైనా, ఎంత డబ్బున్నవారైనా సరే అరెస్ట్ చేసి చట్టబద్ధంగా శిక్షించాలని డిమాండ్ చేశాం. దీనిపై డిజీ సానుకూలంగా స్పందించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఇప్పటికైనా ఇటువంటి దరిద్రపు ఆలోచనలు మానుకో జగన్. నీ నీచ బుద్ధి, మీ టీమ్ దుర్మార్గపు ఆలోచనలు ప్రజలందరికీ అర్థమైపోయాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. త్వరలోనే మీ కుట్రలన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని వర్ల రామయ్య హెచ్చరించారు.

అనంతరం ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల చేత ఛీత్కరించబడిన వైఎస్సార్సీపీ, తన రాజకీయ మనుగడ కోసం అత్యంత నీచమైన, వికృత చేష్టలకు పాల్పడుతోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎటువంటి సిద్ధాంతాలులేని ఆ పార్టీ, కేవలం ప్రజల మధ్య విద్వేషాలు రగిలించి పబ్బం గడుపుకోవాలని చూస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిత్వాన్ని హననం చేసేలా వైఎస్సార్సీపీ 'సైకో సైన్యం' సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు సృష్టిస్తోంది. అంతర్జాతీయంగా జరిగిన ఏదో అంశాన్ని మార్ఫింగ్ చేసి, ముఖ్యమంత్రికి ఆపాదించడం జగన్ మోహన్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకుపోతుంటే వాటిని చర్చకురాకుండా చేసేందుకే ఇటువంటి 'చౌకబారు' విమర్శలు, బూతుల సంస్కృతిని వైఎస్సార్సీపీ ప్రోత్సహిస్తోంది. సజ్జల రామకృష్ణరెడ్డి కుమారుడు భార్గవరెడ్డి నేతృత్వంలో సోషల్ మీడియా వింగ్ ద్వారా విష ప్రచారం సాగుతోంది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు వేధించిన వీరు, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా తమ పద్ధతి మార్చుకోకపోవడం విచారకరం. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న పార్టీగా మేము పోలీసు వ్యవస్థను ఆశ్రయించాం. ఈ కుట్రల వెనుక ఉన్న వారిని, సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వర్ల రామయ్య నాయకత్వంలో సీఐడీ డీజీకి ఫిర్యాదు చేశాం. జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న ఇటువంటి కుట్రలను, అవాస్తవాలను రాష్ట్ర ప్రజలు గమనించాలని, మీడియా కూడా ఇటువంటి తప్పుడు ప్రచారాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, బండారు వంశీకృష్ణ పాల్గొన్నారు.

# ఉపమాక శ్రీవేంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం

**ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి అనిత**





ఉపమాక (చైతన్యరథం): ఉపమాక శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక కళ్యాణం నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అధికారులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు మంత్రికి బహూకరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళ్యాణ వేదిక వద్ద కోలాటం, భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన చిన్నారి వెంకట సాయి గాయత్రి చేసిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ నృత్య కళాకారులను మంత్రి అభినందించి సత్కరించారు. మహిళల మధ్య కూర్చుని ప్రదర్శనలు తిలకిస్తూ చిన్నారులతో ముచ్చటించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. మంత్రి అనిత ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జగన్‌కు హిందు ధర్మంపై విశ్వాసం లేదు

**●తిరుమల లడ్డూలో జరిగిన అపచారంపై హిందూ సమాజం రగిలిపోతోంది...**

**●ఏపీ సాధు పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం... మండిపడ్డ సాధువులు**

విజయవాడ (చైతన్యరథం): జగన్‌కి హిందు ధర్మంపై విశ్వాసం లేదని పలువురు సాధువులు మండిపడ్డారు. వైసీపీలో జగన్ రెడ్డి నుంచి వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వరకు అందరూ కూడా దుర్మార్గులేనని ధ్వజమెత్తారు. వాళ్లు చేసిన తప్పులను ఒప్పుకోకుండా తప్పుల మీద తప్పులు చేస్తూనే ఉన్నారని వారిలో ఏమాత్రం పశ్చతాపం అనేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో లడ్డూ అపవిత్రంపై ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలోని స్వర్ణ ప్యాలెస్ హెటల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న స్వామీజీలు ప్రసంగించారు.

**రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాస నంద సరస్వతి మాట్లాడుతూ....** 'గత ప్రభుత్వంలో అనేక సందర్భాల్లో టీటీడీలో అక్రమాలు బయటపడ్డాయి. 151 సీట్ల నుంచి 11 సీట్ల దిగజారిపోయిన కూడా వారికి ఇంకా బుద్ధి రావడం లేదు. తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని రసాయనాలతో తయారు చేసి మహాపరాధానికి పాల్పడ్డారు. ఇది క్షమించరాని నేరం. దేవుడు తప్పనిసరిగా బాధ్యులను కఠినంగా శిక్షిస్తారనే నమ్మకం ఉంది. కచ్చితంగా ఇదంతా కూడా జగన్ రెడ్డి కనుసన్నల్లోనే జరిగింది.

**హిందూ సమాజం రగిలిపోతోంది : శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి...** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జరిగిన అపచారంపై యావత్ హిందూ సమాజం రగిలిపోతోందని, ఈ ఘోరానికి ఒడిగట్టిన దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని అమరావతి శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ విషయంలో ఆధారాలతో సహా నిజాలు బయటపడినా, తప్పు చేసిన వారు సమర్థించుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

**అపచారం గత ప్రభుత్వంలోనే జరిగింది : శ్రీశ్రీశ్రీ రమణ జ్యోతి స్వామిజీ...** ప్రపంచవ్యాప్తంగా కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి ఉన్నారని, రూపాలను బట్టి దేవుని నామం మారుతుందని రమణ జ్యోతి స్వామిజీ అన్నారు. దేవునికి అపచారం జరగడం మొదటిసారి కాదని, రాముడి తల నరికారు, వెండి సింహాలు దొంగతనం చేశారు, శాసనాలు పోవడం వంటి ఘటనలు జరిగాయని గుర్తుచేశారు.

**దైవానికి హాని చేసిన వారు లోకానికి హానికరం : మాతాజీ** కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామిని మోసం చేసిన వారు సమాజంలోని ప్రజలను ఏమాత్రం లెక్క కాదని, శివరామ దీక్షితులవారి పీఠం మాతాజీ స్పష్టం చేశారు. దైవానికి హాని చేసిన వారు లోకానికి కూడా హానికరమని అన్నారు.

**హిందూ దేవుళ్లపై అపవాదులు వేస్తున్నారు : విశ్వశక్తి పీఠం శీమంతుల పార్వతీ మాతాజీ...** 'కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ జరగడం క్షమించరాని నేరం. తప్పు చేసిన వారు పశ్చాత్తాపం పడకపోవడం వారి అహంకారానికి నిదర్శనం. హిందూ దేవుళ్లపై లేనిపోని అపవాదులు వేస్తూ, ప్రజలను ప్రలోభపెట్టి మత మార్పిడులకు పాల్పడుతున్నారు.

**జగన్ క్షమాపణలు చెప్పాలి : స్వామి శ్రీనివాస్ నంద సరస్వతి...** 'గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో హిందూ దేవాలయాల మీద జరిగిన దాడులు, అపచారాలు చూస్తుంటే.. పూర్వం గజనీ మహమ్మద్, ఘోరీ మహమ్మద్ వంటి వారు చేసిన ఆలయాల విధ్వంసం గుర్తుకు వచ్చిందన్నారు.

**గత ప్రభుత్వంలో రాళ్లలా లడ్డూలు : మాతా ఓం శ్రీ...** 'తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ఎవరి ప్రమేయం ఉంది అనేదాని కంటే, ఆ పవిత్రతను కాపాడటంలో గత పాలకులు విఫలమయ్యారన్నదే నిజం. జగన్మోహన్ రెడ్డి క్రైస్తవ మతాన్ని అడ్డం పెట్టుకుని హిందూ ధర్మాన్ని తొక్కేయాలనుకోవడం అజ్ఞానమే అవుతుంది. గత ప్రభుత్వ హయాంలో లడ్డూల నాణ్యత దారుణంగా పడిపోయిందని, అవి రాళ్లలా ఉన్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు.

# పదవికే వన్నే తెచ్చే నాయకుడు పోతుల బాలకోటయ్య

**●సోషల్ వెల్ఫేర్ బోర్డు నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్**




విజయవాడ (చైతన్యరథం): ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు నూతన కార్యాలయం విజయవాడ ఎన్టీఆర్ అడ్మిన్ భవన్ ఎరైవల్ బ్లాక్ (బస్ స్టాండ్) 4వ ఫ్లోర్‌లో శుక్రవారం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ బాలకోటయ్యను, డైరెక్టర్ లను ఎంపీ శివనాథ్ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఛైర్మన్ బాలకోటయ్య కు పుష్పగుచ్చాన్ని అందజేసి అభినందిస్తూ సత్కరించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... నిస్వార్థ పరుడైన ప్రజా సేవకుడు పోతుల బాల కోటయ్య .ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు నిర్వహించటం ఎంతో సంతోషంగా వుందన్నారు.. నిరంతరం ప్రజా సేవకుడిగా ఏ పదవీ ఆశించకుండా పనిచేసిన పోతుల బాలకోటయ్య కు సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ గా పదవి రావడం...ఆ పదవికే వన్నె చేకూరి నట్లుగా భావిస్తున్నన్నారు. నూతన కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు దగ్గర సైతం బాలకోటయ్య చేసిన మహత్తర ప్రతిపాదన చర్చకు వచ్చిందన్నారు. బాలకోటయ్య చెప్పిన విధంగా అన్ని సంక్షేమ హాస్టల్స్ కు భారత రాజ్యంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ నివాసం పేరు రాజగృహ పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారన్నారు.

# హానిలేని వైద్యానికి చిరునామా హెూమియో



గుడివాడ (చైతన్యరథం): హానిలేని వైద్యానికి చిరునామా హెూమియోపతి అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ మియో కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని డాక్టర్ గురురాజు ప్రభుత్వ హెూమియో మెడికల్ కళాశాల 80వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మియోపితామహుడు డాక్టర్ హనీమూన్ చిత్రపటానికి నివాళులర్పించి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. వేడుకల్లో సందడి చేసిన విద్యార్థుల్లో ఎమ్మెల్యే రాము మరింత జోష్ నింపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... దక్షణ భారతదేశంలోనే తొలిగా ఏర్పాటైన గుడివాడ హెూమియో కళాశాల, వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. వేడుకల్లో విద్యార్థుల ఉత్సాహం చూస్తుంటే తన కళాశాల రోజులు గుర్తుకువస్తున్నాయనీ అన్నారు. ఈజీ సీట్లు కోల్పోతున్న సమయంలో విద్యార్థులు చూసిన పట్టుదల అభినందనీయం అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# వంతెన నిర్మాణంతో తీరనున్న కష్టాలు

**● రూ.2 కోట్లతో మొదలైన విజినిగిరి - తానవరం కాజ్ వే నిర్మాణం**

**● కాంక్రీట్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**



శృంగవరపుకోట (చైతన్యరథం): విజినిగిరి – తానవరం మధ్య కాజ్ వే వంతెన పనులను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శుక్రవారం పరిశీలించారు. జామి మండలంలోని విజినిగిరి మరియు తానవరం గ్రామాలను అనుసంధానించే ఈ అత్యంత కీలకమైన కాజ్ వే వంతెన నిర్మాణ పనుల్లో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. సుమారు రెండు కోట్ల రూపాయల భారీ వ్యయంతో చేపట్టనున్న ఈ వంతెనకు రెండు నెలల క్రితమే శంకుస్థాపన జరగగా, తాజాగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్వయంగా కాంక్రీట్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని, నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో కూడిన వంతెనను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంత వాసుల దశాబ్దాల కల సాకారం కానుందని, వర్షాకాలంలో వాగులు పొంగిపొర్లినప్పుడు రాకపోకలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడే విజినిగిరి, తానవరం గ్రామస్థులకు ఈ వంతెన ఒక వరప్రసాదంగా మారనుందన్నారు. తమ చిరకాల వాంఛను నెరవేరుస్తూ, పనులు వేగవంతం చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి గ్రామస్థులు ఘనంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొనగా, ఎమ్మెల్యే చొరవ పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎల్ కోట మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

# ఒంగోలు జాతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది

**● ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణమైన ఒంగోలు జాతి పశువులు ప్రస్తుతం అంతరించిపోయే దశలో ఉన్నాయని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఆయన అసెంబ్లీ లో మాట్లాడుతూ ఒంగోలు జాతి ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందని, మన రాష్ట్రంలో పుట్టిన ఈ జాతిని బ్రెజిల్ దేశం 'నెలోర్' పేరుతో అభివృద్ధి చేసి మాంసం ఎగుమతుల్లో అగ్రస్థానంలో నిలిచిందని, ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నెముకగా మారిందని గుర్తుచేశారు. అయితే మన రాష్ట్రంలో క్రాస్ బ్రీడింగ్, అక్రమ రవాణా, సరైన మౌలిక సదుపాయాల లేమి కారణంగా ఈ జాతి సంఖ్య రెండు నుంచి మూడు వేల వరకు పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో వేల సంఖ్యలో ఒంగోలు ఆవులు పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు అక్రమంగా తరలిపోయాయని విమర్శించారు. జాతి సంరక్షణ కోసం ప్రతి ఒంగోలు ఆవుకు ఆర్ఎఫ్ఐడీ డిజిటల్ ట్యాగింగ్ చేసి ట్రాకింగ్ వ్యవస్థ అమలు చేయాలని, రాష్ట్ర సరిహద్దుల్లో కఠిన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే హర్యానా, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల తరహాలో పశు ప్రదర్శనలు నిర్వహించి ఉత్తమ పశువులకు రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ఒంగోలు ఆవుల సంరక్షణ బాధ్యత చేపట్టాలని, స్వచ్ఛమైన దేశవాళీ ఆవు నెయ్యితో స్వామివారికి నైవేద్యం సమర్పించే అవకాశం కల్పించాలని సూచించారు. రైతులకు ఎలైట్ దూడల కొనుగోలుపై 100 శాతం బీమా మరియు సబ్సిడీ కల్పిస్తేనే ఈ విశిష్ట జాతిని భవిష్యత్ తరాలకు అందించగలమని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు.

# మరో హామీ నెరవేర్చిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

టెక్కలి (చైతన్యరథం): నియోజకవర్గంలో సంతబొమ్మాళి మండలంలో మత్స్యకార గ్రామాలలో వెలుగులు నింపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీల మేరకు ఆయా గ్రామాలలో సోలార్ లైట్స్ (సౌర విద్యుత్ ఆధారిత దీపాలు) పంపిణీ చేశారు. ఉమిలాడ, భావన పాడు గ్రామాలలో సోలార్ లైట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర పౌరవిమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో. సాగర మాల ప్రాజెక్టులో భాగంగా..ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా.. ఈ కార్యక్రమాన్ని చేపట్టడంలో ఎంతో శుభపరిణామం అని, ఇందుకు కృషి చేసిన కేంద్రమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకుకి కృతజ్ఞతలు తెలిపారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# రైతుల అంగీకారంతోనే నేవీ డిపో ప్రాజెక్టు

**●90 శాతం మంది ప్రజలు నేవీ డిపోకు అనుకూలంగానే ఉన్నారు**

**●కొద్ది మంది స్వార్థపరుల దుష్ప్రచారాలు నమ్మొద్దు**

**●చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం**

**●ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**



ఏలూరు (చైతన్యరథం): నేవీ ఆయుధ డిపోకు భూములు ఇచ్చేందుకు 90 శాతం మంది ప్రజలు అనుకూలంగానే ఉన్నరన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెంలో వెలసిన మద్ది ఆంజనేయస్వామి క్షేత్రాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఎంపీ మాట్లాడారు. వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ఏలూరు జిల్లాకే ప్రతిష్టాత్మకంగా నిలుస్తుందన్నారు. కొయ్యలగూడెం ప్రాంతంలో నేవీ డిపోకు భూములు సేకరించే ముందు తాను అక్కడి గ్రామాల రైతులందరినీ పిలిచి మాట్లాడుతున్నానని అందరూ సానుకూలంగానే స్పందిస్తున్నారన్నారు. దాదాపు 900 పైగా ఎకరాలకు సంబంధించిన రైతులు తమ అంగీకార పత్రాలను కూడా ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. రైతులందరినీ ఒప్పించి ముందుకు వెళ్తామని ఎవరిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం తనకు గానీ, ప్రభుత్వానికి గాని లేదన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం ప్రాంతాలు  పట్టణాలుగా అభివృద్ధి చెందుతాయని ఎంపీ తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కూడా తమపై ఉంద న్న ఎంపీ, నేవీ డిపో వల్ల ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా రెండు వేలమందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి పరోక్షంగా పదివేల నుంచి 20 వేల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించారు. నేవీ డిపోకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ భూములు లేని వారు కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని, వేరే ప్రాంతాలకు చెందిన వాళ్ళని తీసుకువచ్చి ఆందోళనలు చేస్తున్నారని ఎంపీ ఆరోపించారు. ఇది ఆయుధం డిపో మాత్రమేనని ఆయుధ కర్మాగారం కాదని ఇక్కడ ఆయుధాలు తయారు చేయరనే విషయాన్ని గమనించాలని ఎంపి కోరారు.

**చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ప్రారంభం**

చింతలపూడి లెఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని ఆ పనులు దిగ్విజయంగా సాగాలని మద్ది ఆంజనేయస్వామిని ప్రార్థించినట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్జీటీ కేసులు సహా అన్ని అవరోధాలను అధిగమించి ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకు వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా కృషి చేస్తున్నారని, దీనిపై ఇటీవలే ముఖ్యమంత్రి ప్రకటన కూడా చేశారని ఎంపీ గుర్తు చేశారు. నూజివీడు, చింతలపూడి నియోజకవర్గానికి ఎంతో ఉపయోగకరమైన ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అదేవిధంగా చింతలపూడి – ఏలూరు రోడ్డు పనులు కూడా దాదాపు పూర్తికావచ్చాయని, మిగిలి ఉన్న నాలుగు కిలోమీటర్ల పనులు కూడా కొద్ది రోజుల్లో పూర్తి అవుతాయని ఎంపీ చెప్పారు. కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తున్నామని, దీనిపై ఎంపవర్మెంట్ కమిటీతో కూడా తాను మాట్లాడినట్టు ఎంపీ చెప్పారు. ఏలూరు జిల్లాలో రోడ్లు, స్మశాన వాటికల పనులకు నిధులు మంజూరు చేశామని, కొన్నిచోట్ల కల్వర్టులు, రోడ్డు బ్రిడ్జిలు పనులు కూడా చేయాల్సిందని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు.

# అమరావతి  - సత్తెనపల్లి రహదారి నిర్మాణం చేపట్టండి

**● అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్**



పెదకూరపాడు (చైతన్యరథం): అమరావతి  – సత్తెనపల్లి రహదారి పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా జీరో అవర్‌లో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ... అమరావతి నుండి సత్తెనపల్లి వరకు వెళ్లే రహదారి పునర్నిర్మాణంపై కూటమి ప్రభుత్వ దృష్టికి ముఖ్య అంశాన్ని తీసుకువచ్చారు. అమరావతిలో 2006 సంవత్సరంలో దలైలామా పర్యటించిన సమయంలో ఈ రహదారి నిర్మాణం చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత ఈ రహదారి నిర్లక్ష్యానికి గురై, ప్రస్తుతం అత్యంత అద్వాన్న స్థితికి చేరుకుందని, ప్రత్యేకంగా వరదల సమయంలో రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. పల్నాడు జిల్లా ప్రజలు రాజధాని అమరావతి వైపు రావాలంటే చాలా కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి పునర్నిర్మాణం అత్యవసరమని, ప్రజలకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు.

# వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

**●పల్నాడు జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ**



వినుకొండ (చైతన్యరథం): ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు రైతు ఆదాయం పెరిగితే రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతాంగాన్ని ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో జీవో అవర్స్‌లో చీఫ్ విప్ జీవి మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయరంగానికి రూ.13,598 కోట్లు కేటాయించడం అభినందనీయం అన్నారు. 2014–19లో నాడు టీడీపీ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రత్యేక నిధులు కేటాయించి రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచడం జరిగిందన్నారు. నాడు 15.4 శాతం ఉన్న వ్యవసాయ వృద్ధిరేటును వైసీపీ పాలనలో 10.2 శాతానికి పడగొట్టి రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. మానవ హక్కుల నివేదిక ప్రకారం వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగి దేశంలోనే మూడో స్థానానికి చేరుతుందన్నారు. కవులు రైతుల ఆత్మహత్యలు దేశంలో ఏపీ రెండో స్థానంలో నిలిపి రైతులకు ద్రోహం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 25 నెలల్లో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ నిధులు కేటాయిస్తూ ప్రోత్సాహకాలు ఇవ్వటం వలన రైతు ఆత్మహత్యలను తగ్గించగలిగామని వివరించారు. రైతులు పండించిన దాన్యం కొనుగోలు చేసిన నాటి వైసిపి ప్రభుత్వం ఆరు నెలలు గడిచిన డబ్బులు చెల్లించకుండా రైతులను ఇబ్బంది పెట్టారని, కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బు 12888 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. నాటి వైసీపీ పాలనలో 8 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించి 20వేల కోట్ల పైగా రైతులు పండించిన పంట నష్టపోతే రైతును ఆదుకోవడం మరిచి నట్టేట ముంచారన్నారు. రైతుల పంట బీమా 2200 కోట్లు చెల్లించాల్సి ఉండగా, పంట బీమా చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. కూటమి పాలనలో ఈక్రాప్ విధానం ద్వారా పంట బీమా చెల్లించడం జరిగిందని వివరించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ధరల స్థిరీకరణకై 3 వేల కోట్లు కేటాయించిన వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రైతును మోసం చేశారని, 20 నెలల కూటమి పాలనలో 1200 కోట్లు రైతులకు అందించి ఆదుకోవడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం  మైక్రో ఇరిగేషన్‌ను ఎత్తివేయడం, డ్రిప్ ఇరిగేషన్, పంట నష్టపరిహారం, ధరల స్థిరీకరణ, రైతుకు పావలా వడ్డీ రుణాలు ఎగ్గొట్టడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారని స్పష్టం చేశారు. ఒక ఎమ్మెల్యేని గిట్టుబాటు ధర అడిగినందుకు రైతును చెప్పుతో కొట్టి అక్రమ కేసులు పెట్టినా నాటి వైసీపీ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# గృహ నిర్మాణకి రూ.6357 కోట్లు కేటాయించడం శుభపరిణామం



చికలూరిపేట (చైతన్యరథం): పేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న గొప్ప లక్ష్యసాధనలో భాగంగా కూటమి ప్రభుత్వం గృహనిర్మాణ రంగానికి బడ్జెట్లో రూ.6,357 కోట్లు కేటాయించి, తమకంటూ ఒక మంచి ఇల్లు ఉండాలనుకునే పేదల భద్రత, గౌరవానికి మద్ధతుగా నిలుస్తోందని,  భవిష్యత్ పై వారి కుండే నమ్మకాన్ని నిజం చేస్తోందని ప్రత్తిపాటి వివరించారు.శుక్రవారం శాసనసభలో గృహనిర్మాణ రంగానికి నిధుల కేటాయింపులు : ప్రభుత్వ లక్ష్యం అనే అంశంపై జరిగిన చర్చలో మాజీమంత్రి ప్రసంగించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన – 2.0లో భాగంగా దేశవ్యాప్తంగా 2కోట్ల ఇళ్లనిర్మాణం కేంద్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంటే, ఎన్టీఆర్ గృహనిర్మాణపథకం: అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఏపీలోని కూటమిప్రభుత్వం 2024– 25 నుంచి, 2028–29 వరకు 17,63,761 గృహాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పేదల కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం గొప్ప బాధ్యతతో ముందుకు వెళతోంది అనడానికి ఇదే నిదర్శనమని ప్రత్తిపాటి చెప్పారు.

షీర్‌వాల్ టెక్నాలజీతో కట్టినందునే నేటికీ టిడ్కో ఇళ్లు చెక్కుచెదరలేదు చిలకలూరిపేటలో 4512 టిడ్కో గృహాలు పూర్తయితే 3వేల ఇళ్లలో నివాసముంటున్నారు. 2014–19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం 2,04,600 ఇళ్లను యుద్ధప్రాదిపతికన షీర్ వాల్ పరిజ్ఞానంతో నిర్మించిందని, గత ప్రభుత్వం ఆ ఇళ్లను పూర్తిగా గాలికి వదిలేసినా, నేటికీ అవి చెక్కుచెదరకుండా ఉన్నాయంటే చంద్రబాబు తీసుకొచ్చిన సరికొత్త నిర్మాణ పరిజ్ఞానమే కారణమని ప్రత్తిపాటి తెలిపారు. ఆనాడు ఎల(క్టానిక్ డ్రా పద్ధతిలో ఇళ్లను కేటాయిస్తే, గత ప్రభుత్వం ఇష్టానుసారం అనర్హులకు కూడా ఇళ్లు కేటాయించిందన్నారు. చిలకలూరిపేటలో అప్పటి మంత్రి నారాయణ సహకారంతో 4,512 ఇళ్లను డ్రా తీసి లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాకే  ఆ ఇళ్లన్నీ సకల హంగులతో పూర్తిచేసి 3వేల ఇళ్లలో కుటుంబాలు నివాసముండేలా చేయడం జరిగిందన్నారు. మరో 1008 గృహాల్లో చిన్నచిన్న నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మొత్తం 5520 ఇళ్లన్నీ కుటుంబాలతో నిండిపోతే, అక్కడే దాదాపు 20వేల మంది నివాసముంటారని ప్రత్తిపాటి తెలిపారు.

టిడ్కో గృహాల్లో ఉండటానికి ఇళ్లు పొందినవారు ఆసక్తిగానే ఉన్నారని, కానీ అక్కడ వారికి అవసరమైన వివిధ రకాల మౌలికవసతులు కల్పించాలని కోరుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. విద్య, వైద్య భవనాలు. ప్రార్థనా మందిరాలు, దుకాణ సముదాయాలు, కుల చేతి వృత్తుల వారికి అవసరమైన వసతులు, కళ్యాణమండపాలు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశానం వంటి వాటిపై ప్రజల నుంచి అభ్యర్థనలు వస్తున్నట్టు ప్రత్తిపాటి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఏర్పాట్లు పూర్తయితే ముఖ్యమంత్రి అనుకున్న విధంగా టిడ్కో సముదాయాలు మరో మినీ పట్టణాలను తలపిస్తాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కీలకం

**●కాకినాడ ప్రజాదర్బార్‌కి అపూర్వ స్పందన : కటకం వెంకట ప్రభాకర్**



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం కీలక వేదికగా నిలుస్తోందని నియోజకవర్గ కో–కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) అన్నారు. ఆయన ఆధ్వర్యంలో  కాకినాడ రూరల్ మూడో డివిజన్ లో  నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. మంత్రి నారా లోకేష్ బాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఆదేశాల మేరకు ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఇల్లు పట్టాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, సీఎంఆర్ఎఫ్, చంద్రన్న బీమా తదితర సమస్యలపై మొత్తం 292 అర్జీలు సమర్పించినట్లు వెల్లడించారు. అందిన ప్రతి అర్జీపై తక్షణమే స్పందించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంపై అసభ్యకర పోస్టులు పెట్టిన వారిని శిక్షించాలి

◆ సీఐడీ డీజీకి టీడీపీ నేత వర్ల రామయ్యతో కలిసి ఎమ్మెల్యే నసీర్ ఫిర్యాదు



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అసభ్యకర పోస్టులు పెడుతూ ఇంకెంత కాలం దిగజారుడు రాజకీయాలు చేస్తారు జగన్... అంటూ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అసభ్యకర పోస్టులు పెట్టిన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారం టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్యతో కలిసి ఎమ్మెల్యే నసీర్ సీఐడీ డీజీని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల మధ్య, వర్గాల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ వైసీపీ అరాచకాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీపైనా, సీఎం చంద్రబాబు నాయుడుపైనా వికృత పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారని మండిపడ్డారు. అందుకే ప్రజలు ఛీ కొట్టి ఇంటికి పంపించినా వైసీపీకి బుద్ధి రాలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతమిస్తున్నారని, వీటి నుంచి ప్రజలను మభ్యపెట్టేందుకు దుష్ట రాజకీయాలకు తెర తీశారని చెప్పారు. వైసీపీ మనుగడ అసాధ్యమనే ఆలోచనతో జగన్ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

# ఇండియా, ఏసియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించిన సైన్స్ సమగ్ర మహోత్సవ్ 2K26

విజయవాడలో ఈనెల 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహించిన "సైన్స్ సమగ్ర మత్సవ్ – 2K26" కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, ఇండియా, ఏసియన్ బుక్ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించడం గర్వకారణమని ఏపీ ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి ప్రవీణ్ ఆదిత్య, ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని విజేతలకు ప్రతిభా పురస్కారాలు, సర్టిఫికెట్లు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 30వేల మంది విద్యార్థులు 118 పాఠశాలల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో.. మొత్తంగా 4 దశల్లో నిపుణుల జ్యూరీ కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆరు నుంచి 9వ తరగతులు చదివే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల్లో అవిష్కరణ శక్తిని, శాస్త్రీయ ఆలోచనలను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ప్రతి విద్యార్థి గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదగాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం మేరకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించడం ఈ సైన్స్ ఇన్నోవేషన్ పోటీ యొక్క ప్రత్యేకత అని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో ముందుండే నాయకుడు బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమం ప్రజల విశేష స్పందనతో విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ మాట్లాడుతూ... ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శాసనసభలో అభివృద్ధి అంశాలపై గళమెత్తి మాట్లాడటమే కాకుండా, కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కొనియాడారు. సెంట్రల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్న నాయకుడు బొండా ఉమానని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలికవసతులు, పేదల సంక్షేమం వంటి అంశాలలో ఎమ్మెల్యే నిరంతరం శ్రద్ధ చూపుతున్నారని, ప్రజల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, స్వయం ఉపాధి పథకాలు, చిన్న వ్యాపారులకు ఆర్థిక సహాయం వంటి అంశాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు.

# బాధితుడికి రూ.2.75 లక్షల ఎల్‌వోసి చెక్కు అందజేత



జగ్గయ్యపేట (చైతన్యరథం): అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని వత్సవాయి మండలం, గోపినేనిపాలెం గ్రామానికి చెందిన మాదుగుల పుల్లారావు తీవ్ర అనారోగ్యంతో కొద్ది రోజులుగా విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు శస్త్రచికిత్స అవసరమని, భారీ మొత్తంలో ఖర్చు అవుతుందని తెలియజేయడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యులు స్థానిక నాయకుల ద్వారా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ దృష్టికి విషయాన్ని తీసుకువచ్చారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే తాతయ్య స్పందించి, తన సిఫార్సు లేఖతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. సీఎంఆర్ఎఫ్ విభాగం వెంటనే స్పందించిన బాధితునికి రూ.2,75,000 (రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను మంజూరు చేసింది. ఎల్‌వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. పేదల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి ఎంతో శ్రద్ధ చూపిస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎంతో మంది పేదలకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే తాతయ్య వెల్లడించారు. అడిగిన వెంటనే సాయం అందించిన ముఖ్యమంత్రికి బాధిత కుటుంబ సభ్యుల తరుపున ఎమ్మెల్యే తాతయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ్ల లక్ష్మణరావు, బొబ్బిళ్ళపాటి ప్రసాద్, జామ ఆనందరావు, వల్లపుదాసు తిరుపతిరావు, పునుగుపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్ - లోకేష్ దిశానిర్దేశంతో టీడీపీ బలోపేతం

●పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలి

●వైసీపీ దుష్ప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి : దేవినేని ఉమా



గుంటూరు (చైతన్యరథం): పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని, అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని టీడీపీ క్యాడర్‌కు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపు ఇచ్చారు. శుక్రవారం నాడు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ల కోసం నిర్వహించిన 'టీడీపీ సంస్థాగత రూపకల్పన – విధులు, బాధ్యతలు' పై మొదటి బ్యాచ్ శిక్షణ తరగతుల్లో మాజీ మంత్రి దేవినేని ఉమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం నారా చంద్రబాబునాయుడు విజన్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిశానిర్దేశంతో టీడీపీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను చురుకుగా పనిచేసేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. శిక్షణా కార్యక్రమాల ద్వారా బాధ్యతలపై స్పష్టత, కార్యాచరణపై దృఢత్వం పెరుగుతాయని పేర్కొన్నారు. ఇకపై అభివృద్ధితో పాటు, తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేసే శక్తులను దీటుగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు.

# శ్రీశైల క్షేత్రంలో మహామండప నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన



గుంటూరు / శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైల దేవస్థానంలో మండప నిర్మాణానికి శంకుస్థాపన చేయడం, నిర్మించే అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి దంపతులు శ్రీశైలం దేవస్థానంలో మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్మాణం మొత్తానికి అయ్యే ఖర్చును దేవస్థాన చైర్మన్ శ్రీ రమేష్ నాయుడుకి చెక్కు రూపంలో విరాళాన్ని అందించారు. మండప నిర్మాణం ద్వారా భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శ్రీశైలం క్షేత్రం దేశవ్యాప్తంగా కోట్లాది భక్తుల ఆరాధ్య దైవక్షేత్రమని, ఇక్కడి అభివృద్ధికి తమవంతు సహకారం అందించడం అరుదైన, అద్భుత అవకాశంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి దంపతులు వెల్లడించారు. దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, దాతలు భాగస్వాములు కావడం అభినందనీయమని శ్రీ భ్రమర టౌన్ షిప్స్ అధినేత శ్రీ గళ్ళా రామచంద్రరావు, మాధవిలు మండప నిర్మాణానికి ముందుకు రావటం పట్ల దేవస్థాన చైర్మన్ రమేష్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● విజయవాడ తూర్పులో ప్రజాదర్బార్ నిర్వహించిన గద్దె అనురాధ

విజయవాడ (చైతన్యరథం): ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వానికి నివేదించేందుకు ఉద్దేశించి ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ చెప్పారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యాక్రమం శుక్రవారం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనరాధ హాజరై ప్రజల నుంచి సమస్యలపై వినతిపత్రాలను తీసుకున్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు జరిగింది. అనంతరం గద్దె అనురాధ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ప్రజలకు ఇళ్ళు, స్థలాలు ఇస్తున్నామంటూ పట్టాలు ఇచ్చారని, అవి కేవలం పట్టాలే.. వాస్తవ రూపం దాల్చలేదన్నారు. ఎంతోమంది తమ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్‌గా అమలు చేస్తుందన్నారు.

# బాలుడికి పునర్జన్మనిచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి

## లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌తో ఆరోగ్యం తిరిగొచ్చి ఎంపీ వేమిరెడ్డిని కలిసిన బాలుడు



నెల్లూరు, (చైతన్యరథం): పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ నిధులు లక్షలాదిమంది ప్రాణాలను కాపాడుతున్నాయి. లివర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఇందుకూరుపేటకు చెందిన బాలుడు ఈదూరు వర్షిత్‌కు కూటమి ప్రభుత్వం గతేడాది జనవరిలో 10 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులు అందజేయగా... లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ పూర్తయి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శుక్రవారం కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వివరాల మేరకు ఇందుకూరుపేట మండలం నరసాపురానికి చెందిన ఈదురు మధు, మీనాక్షి దంపతుల చిన్న కుమారుడు వర్షిత్(9) లివర్ సమస్యలతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని జనసేన నాయకులు గుడి హరి రెడ్డి, స్థానిక నాయకులు వేమిరెడ్డి దంపతులకు, డాక్టర్ అర్జున్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన వారు.. సీఎంఆర్ఎఫ్ లో నమోదు చేయించి 10 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులతో పాటు.. అర్జున్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఆపరేషన్‌కు అవసరమయ్యే ఇతర నిధులను, వసతులను సమకూర్చారు. ఈ చెక్కును గతేడాది జనవరి 28న ఎంపీ చేతులమీదుగా అందజేయగా.. అనంతరం ఆపరేషన్ పూర్తయి వర్షిత్ ఆరోగ్యంగా తయారయ్యారు. ఈ నేపథ్యంలో తమకు ప్రాణదానం చేసిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఇందుకు సంపూర్ణ సహకారం అందించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని వర్షిత్ కుటుంబ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం రుణపడి ఉంటామని వారు సంతోషం వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్యే పట్టుదల..నెరవేరిన గుడిపల్లి కాలువ కల

కోవూరు (చైతన్యరథం): బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రూ. 50 లక్షలతో గుడిపల్లి కాలవపై బ్రిడ్జి నిర్మాణం, ఇరు వైపులా రివిట్మెంట్ వాల్ నిర్మాణానికి ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గుడిపల్లి కాలవపై బ్రిడ్జి నిర్మాణం బుచ్చిరెడ్డి పాళెం వాసుల దశాబ్దాల కల అన్నారు. గుడిపల్లి కాలువపై బ్రిడ్జి నిర్మాణం ఇరు వైపులా రివీట్మెంట్ వాల్ నిర్మిస్తానన్న ఎన్నికల నాటి హామి నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా మార్చిన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుకుంటూ నిధుల వెసలుబాటును బట్టి దశల వారీగా పట్టణంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. గుడిపల్లి కాలవ పై బ్రిడ్జి నిర్మాణం ద్వారా స్థానిక 11 వ వార్డు ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందనన్నారు. బ్రిడ్జ్ నిర్మాణాన్ని అత్యంత నాణ్య ప్రమాణాలతో.. పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీని గ్రేడ్-2 స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం ద్వారా మరిన్ని నిధులు, మెరుగైన వసతులు సమకూరనున్నాయన్నారు. అక్రమ ఇసుక, గ్రావెల్ తవ్వకాలకు పాల్పడే వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హెచ్చరించారు. అక్రమ దందాలు చేసే వారు ఎంతటి వారైనా సరే తన దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. గృహ నిర్మాణ అవసరాలకు సంబంధించి గ్రావెల్, ఇసుక అవసరమైతే స్థానిక రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతితో పగలు మాత్రమే తోలుకోవాలని సూచించారు. పట్టణంలో అసాంఘిక శక్తుల ఆట కట్టించేందుకు పోలీసు యంత్రాంగానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్నారు. అసాంఘిక శక్తులను అణిచి వేసే విషయంలో రాగ ద్వేషాలకు అతీతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి శేషయ్య, టీడీపీ గౌరవ అధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, స్థానిక కార్పొరేటర్ రాచూరు సత్యనారాయణ, పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు బత్తల హరికృష్ణ, వింజం రామానాయుడు, షేక్ పర్వీన్ లతో పాటు పట్టణ కౌన్సిలర్లు టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్లతో విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం

## తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి



కోవూరు, (చైతన్యరథం): కోవూరులోని న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ప్రారంబించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను తిలకించి, వారికి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అనేక మంది మేధావుల పరిశోధనల ఫలితంగా మన జీవన విధానంలో అనేక మార్పులు వచ్చాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన కొత్త ఆవిష్కరణలతో ప్రపంచంలో ఏ మారుమూల ఏమి జరిగినా వేంటనే తెలుసుకోగలుగుతున్నామన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో అనేక మంది చేసిన పరిశోధనలు కారణంగా ఆధునిక వసతులు అందుబాటులోకి వచ్చాయి. మీరు కూడా కొత్త,కొత్త ఆవిష్కరణల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు చెప్పే అంశాలను క్రోడీకరించికొని పరిశోధనలు చేసి సైంటిస్ట్ లుగా ఎదగాలన్నారు. సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులలో సృజనాత్మక,శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందన్నారు. స్కూల్ నిర్వాహకులు నంద కిషోర్, అనిత పెద్ద,పెద్ద కార్పోరేట్ స్కూళ్లు కు దీటుగా ఈ స్కూల్‌ను నిర్వహిస్తూ, రోబోటిక్ లాంటి అధునాతన విద్యను కూడా ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు ఈ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

## అధికారుల సాయంతో డాక్టర్ గణేశ్ కుమార్ పర్యవేక్షణ

నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని కామాటీవీధిలో డ్రైనేజీ, రోడ్డు దెబ్బతినడం తదితర సమస్యలపై 47 డివిజన్ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ మున్సిపల్ అధికారులతో సమీక్షించి వెంటనే స్పందించారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు సూచనల మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించిన ఇంజినీరింగ్ సిబ్బంది పరిస్థితిని సమీక్షించి తాత్కాలికంగా నీరు నిల్వ కాకుండా శుభ్రపరిచే పనులు చేపట్టారు. పాత డ్రైనేజీ లైన్‌లో మురుగు చేరడంతో సమస్య తలెత్తిందని గుర్తించారు. వెంటనే శుభ్రపరచి, దెబ్బతిన్న భాగాలను మరమ్మతు చేసే పనులు ప్రారంభించారు. రహదారి భాగంలో ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మాట్లాడి తక్షణమే పనులు పూర్తి చేయాలని సూచించారు. శాశ్వత మరమ్మతుల కోసం అంచనాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ ఉపాధ్యక్షులు మదనం భేటీ మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, బూత్ ఇన్చార్జిలు కంచి కృష్ణ , నీలకంఠ మునికృష్ణ, మహాభాష, సునీల్ సింగ్, యూత్ టీం బాలాజీ తదితరులతో కలిసి పర్యటించారుస్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మలేరియా, డెంగ్యూ నివారణ చర్యలుగా దోమల మందు (స్ప్రే శానిటేషన్ కార్యక్రమాలు కూడా నిర్వహించారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని డాక్టర్ గణేష్ కుమార్ హామీ ఇచ్చారు. ప్రజలు కూడా సహకరించి చెత్తను డ్రైనేజీలో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి దృష్టికి తేవాలని అలాగే ప్లే స్టోర్‌లో. పురమిత్ర వినియోగించాలని మున్సిపల్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# ఫత్తేఖాన్ పేటలో ఘనంగా ఇఫ్తార్ విందు

## ఏపీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్




నెల్లూరు నగరంలోని ఫతేఖాన్ పేట లోని జామియా నూరుల్ హుదా ముద్రసాలో జరిగిన ఇఫ్తార్ విందులో ఏపీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, తాను పుట్టి, పెరిగిన ప్రదేశం ఇదేనని తన బాల్యం ఈ మసీదులోనే గడిచిందని గుర్తు చేసుకున్నారు. ప్రఖ్యాత ఇస్లామిక్ పండితులు ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సహాబ్ మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన లేకుండా ఇక్కడికి రావడం చాలా బాధగా ఉందని ఎప్పుడు వచ్చినా ఆయన ఆశీస్సులు తీసుకొని వెళ్లేవారమని అన్నారు. ముఫ్తీ అబ్దుల్ వహాబ్ ఆశయాలను రషీద్, ఇలియాస్ లు చక్కగా ముందుకు తీసుకెళు తున్నారని, అబ్దుల్ వహాబ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సహాయ సహకారాలను వక్ఫ్ బోర్డు, ప్రభుత్వం తరఫున అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మైనుద్దీన్, కరిముల్లా, సమీ హుసేని, సాబీర్ ఖాన్, ఇంతియాజ్, మదీనా వాచ్ ఇంతియాజ్, హయత్ బాబా, పాషా మొహిద్దిన్, మోలానా అజీజ్, రసూల్, కాలేశా, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# వెండికొండపై ధర్మ రథాలకు అమితాదరణ

## మరిన్ని ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు టీడీడీ ప్రణాళిక



తిరుమల (చైతన్యరథం): తిరుమలలో భక్తుల సౌకర్యార్థం తితిదే నిర్వహిస్తున్న శ్రీవారి ధర్మరథాలు ప్రజాదరణ పొందుతున్నాయి. బస్సులు వచ్చే సమయాన్ని తెలిపేలా డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో వేచిచూసే సమయం తగ్గి ఉచిత సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో 12 అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ఇవి రోజుకు సగటున 300 ట్రిప్పులు, ఒక్కో ట్రిప్పునకు సుమారు 6.5 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నాయి. ఈ విధానం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ప్రత్యక్ష బస్సు సమాచారం అందించే తొలి సాంకేతిక ప్రయోగంగా నిలుస్తోంది. ధర్మరథం బస్సులు, ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరగడంతో స్థానికంగా ప్రైవేటు బస్సులు, జీపులు వినియోగించేవారు తగ్గారు. తిరుమలలోని 20 బస్టాపుల్లో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయగా హైదరాబాద్‌కు చెందిన బీఎన్ టెక్నోట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వాటిని విరాళంగా ఇచ్చింది. ఒలెక్ట్రా గ్రీన్టెక్ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తోంది. ఈ విధానంలో పది నిమిషాల్లోనే బస్సులు వస్తున్నాయి. ఇంధన వినియోగం తగ్గించడంతోపాటు కాలుష్య నియంత్రణకు, తిరుమలలో ప్రజారవాణా వ్యవస్థను బలోపేతానికి తితిదే కృషిచేస్తోంది. భక్తుల కోసం ప్రస్తుతం రాత్రి 9 నుంచి ఉదయం 5 గంటల వరకు ఎలక్ట్రిక్ బస్సులు 60 ట్రిప్పుల వరకు తిప్పుతున్నారు. ఆదరణ నేపథ్యంలో ఆర్టీసీ తో కలిపి అదనంగా ట్రిప్పులు పెంచనున్నారు. ప్రతిరోజూ వేలమంది ఉచిత బస్సు సేవలను వినియోగించుకుంటున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని బస్సులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



పెనుగొండ నియోజకవర్గం పెనుగొండ పట్టణం మడకశిర రోడ్డులోని పార్లమెంట్ సభ్యుడి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 మంది లబ్ధిదారులకు మంజూరైన 765970 లక్షల రూపాయల చెక్కులను అందజేసిన హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, పాల్గొన్న ఎంపీ కుమారుడు, సాయి కళ్యాణ్ తదితరులు

# అహోబిల క్షేత్రాల్లో వైభవంగా బ్రహ్మోత్సవాలు





ఆళ్లగడ్డ, (చైతన్యరథం): ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఎగువ అహోబిలంలో జ్వాలా నరసింహస్వామి పొన్న చెట్టుపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. మురళీకృష్ణుడి అలంకారంలో జ్వాలా నరసింహస్వామి పొన్నచెట్టు వాహనంలో కొలువుదీరగా.. ఆలయ పుర వీధుల్లో అర్చకులు ఊరేగించారు. దిగువ అహోబిలంలో ప్రహ్లాద వరదస్వామి శరభ వాహనంపై కొలువుదీరి భక్తులకు అభయప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కళారాధన వేదికపై మదనపల్లికి చెందిన శ్రీవేద నృత్యాలయ వారి భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది.

### దిగువ అహోబిలంలో....

ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం దిగువ ఆహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మోహిని అలంకృతుడైన స్వామి పల్లకిలో కొలువుదీరి ఆలయ తిరు వీధుల్లో ఊరేగుతూ అహోబిలం మఠానికి చేరుకున్నారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ తొలి పూజ చేశారు. అనంతరం చత్రవట నరసింహస్వామి ఆలయానికి చేరుకోగా అర్చకులు వేదమంత్రాలతో పూజ చేశారు. భక్తుల కోరిక మేరకు ఇళ్ల చెంతకు స్వామి చేరుకోగా ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఎగువ అహోబిలంలో జ్వాలా నరసింహస్వామి వేణుగోపాలస్వామి అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఏఈవో రామానుజన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

# పార్కు స్థలాలను మనమే కాపాడుకోవాలి

## నెల్లూరు రూరల్ టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పిలుపు

నెల్లూరు (చైతన్యరథం): రూరల్ నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్, మిక్స్ కాలనీలో స్థానిక ప్రజలు ఏర్పాటు చేసుకున్న పార్కును టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్థి అంటే ప్రజల ఆస్థి. ఆ ఆస్తులను కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో 17 ఎకరాలు విస్తీర్ణం కలిగిన 300 కోట్ల రూపాయల విలువైన పార్కుల ప్రభుత్వ భూమిని 6కోట్ల 70 లక్షల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడలను నిర్మించి కబ్జాదారుల బారినుండి కాపాడామన్నారు. మిక్స్ కాలనీలో అందరికీ ఉపయోగపడేవిధంగా ఒక మంచి పార్కును ఏర్పాటుచేసిన మిక్స్ కాలనీ ప్రజలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. పై కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు మనుబోలు రామ్మోహన్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, మురళి రెడ్డి, చెన్నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పోలూరు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అనంత ఎర్ర బంగారానికి విదేశాల్లో గిరాకీ



ఉరవకొండ (చైతన్యరథం): అనంత ఎర్ర బంగారానికి విదేశాల్లో డిమాండ్ పెరుగుతోంది. నాణ్యమైన దిగుబడులు విదేశీ సంస్థలను ఆకర్షిస్తున్నాయి. ఉరవకొండ, రాయదుర్గం ప్రాంతాల్లోని పండించే మిర్చి ఐరోపాతోపాటు అమెరికా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ విస్తరిస్తుండటంతో మిర్చి కీలకంగా మారింది. నేల స్వభావం, అనుకూల పరిస్థితులు, ఒప్పందాలకు వీలైన నాణ్యత, మిరప రకాల్లో ఘాటు ఎక్కువ, రంగు, నిల్వ సామర్థం అధికంగా ఉండటం ఎగుమతులకు కలిసి వస్తోంది.. దళారులు, మార్కెట్ ఒడిదొడుకులను బట్టి మిరప రైతులు కొన్నిసార్లు నష్టపోతున్నారు. ఇప్పుడు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటూ స్థిర ఆదాయం పొందుతున్నారు. పంట వేయడానికి ముందే ధర నిర్ణయిస్తున్నారు. మార్కెట్లో ధరలు పడిపోయినా ఒప్పందం కుదుర్చుకున్న ధరకే కొనుగోలు చేస్తున్నారు. ఒకవేళ పెరిగితే ఆ ధరకే కొంటారు. రైతులకు నష్టభయం లేనట్టే. చాలామంది రైతులు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. నిత్యం పర్యవేక్షణ మిరప సాగులో అధికంగా పురుగుల మందులు, రసాయన ఎరువులు వినియోగిస్తారనే అభిప్రాయం ఉంది. పరిమితికి మించి రసాయనాలు వాడినట్లు పరీక్షల్లో తేలితే ఎగుమతికి విదేశీ కంపెనీలు నిరాకరిస్తాయి. సస్యరక్షణ విధానాల్లో పండించిన మిరపకు మంచి ధరలు లభిస్తున్నాయి. ఇందుకు కంపెనీలే మొక్క దశ నుంచి స్థానిక సిబ్బంది ద్వారా పర్యవేక్షణ సాగిస్తారు. ఎలాంటి మందులు వాడాలి అన్న విషయాల్లో సూచనలు చేస్తున్నారు. పురుగుల మందు వినియోగం తగ్గడంతో పెట్టుబడి తగ్గుతోందని రైతులు పేర్కొంటున్నారు.

# ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో ప్రవాసాంధ్రుల పాత్ర కీలకం

- ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు కోరుతున్నది గుర్తింపు మాత్రమే
- పార్టీలోకి యువరక్తం రావడం మంచిదే... సీనియర్లనూ కలుపుకెళ్లాలి
- ప్రభుత్వానికి, ప్రవాసాంధ్రులకు సంధానకర్తగా వ్యవహరిస్తా
- రాష్ట్రం పది కాలాల పాటు చల్లగా ఉండాలంటే మళ్లీ కూటమి రావాలి
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి (నార్త్ అమెరికా) కోమటి జయరాం

'రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ప్రవాసాంధ్రుల పాత్ర కీలకమైంది. చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రాభివృద్ధిలో మా వంతు పాత్ర పోషిస్తాం. ప్రభుత్వానికి, ప్రజలకు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించి ప్రత్యేకమైన ట్రెండ్ సృష్టిస్తాం' అంటున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్పెషల్ రిప్రజెంటేటివ్ ఫర్ నార్త్ అమెరికా కోమటి జయరాం. 'ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు పదవులు కావాలని అడగడం లేదు. కేవలం గుర్తింపు మాత్రమే కోరుకుంటున్నారు. లోకేష్ పార్టీని విజయవంతంగా ముందుకు తీసుకెళతారన్న నమ్మకం నాతో పాటు అందరిలోనూ ఉంది. ఆయన తండ్రిని మించిన తనయుడు అవుతారనడంలో ఎటువంటి సందేహం లేదు' అంటున్న

**కోమటి జయరాంతో చైతన్యరథం ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూ...**



**ఏపీ ప్రభుత్వ స్పెషల్ రిప్రజెంటేటివ్‌గా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు?**

**జ:** గతంలో 2014-19 మధ్య కూడా నేను స్పెషల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేశాను. ఎన్ఆర్ఐలను రాష్ట్రానికి అనుసంధానించి అభివృద్ధికి తోడ్పడటం మా ప్రధాన లక్ష్యం. విభజన తర్వాత రాష్ట్రాభివృద్ధి కోసం పలు ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,500 ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ ఎడ్యుకేషన్‌లో కీలక భాగస్వామ్యం వహించాం. శ్మశానవాటికలను అభివృద్ధి చేశాము. అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టాం. త్వరలో నేను బాధ్యతలు చేపట్టిన వెంటనే ఏ రకంగా ముందుకెళ్లాలో రూట్ మ్యాప్ రూపొందిస్తాం. ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నదే మా ప్రధాన ధ్యేయం. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ఎన్ఆర్ఐలకు వివరించి మరిన్ని పెట్టుబడులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. ప్రవాసాంధ్రులకు, ప్రభుత్వానికి సంధానకర్తగా వ్యవహరించి రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం.

**యూఎస్ఏ ఎన్ఆర్ఐ టీడీపీ కో-ఆర్డినేటర్‌గా ఇప్పటివరకు ఎటువంటి పాత్ర పోషించారు?**

**జ:** ఎన్ఆర్ఐ టీడీపీ కో-ఆర్డినేటర్‌గా 2019-24 నడుమ పార్టీ కేడర్‌ను సమీకరించి గత ఎన్నికల్లో కూటమి విజయంలో కీలక పాత్ర పోషించాం. మీరు గమనిస్తే ప్రతిపక్షంలో ఉన్నపుడు ఏ కార్యక్రమమైనా ఎన్ఆర్ఐల నుంచే ప్రారంభమయ్యేది. ధైర్యంగా ముందుకువచ్చి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాం. స్థానికంగా ఉన్న కేడర్‌ను సమన్వయం చేసుకుని పార్టీని బలోపేతం చేశాం. ఎన్ఆర్ఐ టీడీపీలో ఎటువంటి ప్రయోజనం ఆశించకుండా నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలు ఎంతోమంది ఉన్నారు. వారు ఎటువంటి పదవులు కోరట్లేదు. కేవలం అధిష్ఠానం గుర్తించాలని మాత్రమే అడుగుతున్నారు. ఎన్ఆర్ఐ టీడీపీని ప్రక్షాళన చేసి, మరింత బలమైన నెట్‌వర్క్ తయారు చేయాల్సి ఉంది. ఈ విషయాన్ని అధినేతల దృష్టికి కూడా తీసుకెళ్లాను. గత ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారి వివరాలను అధిష్ఠానానికి అందజేశాను. కష్టకాలంలో అండగా నిలిచే ఎన్ఆర్ఐలు పార్టీ నుంచి కోరుకుంటున్నది కేవలం గౌరవం మాత్రమే. పనిచేసిన వారిని గుర్తించాలని కోరుకుంటున్నా.

**చంద్రబాబు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎలా పని చేస్తోంది?**

**జ:** ఐదేళ్ల జగన్ అరాచకపాలన తర్వాత చాలా రిలీఫ్‌గా ఫీలవుతున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం జెట్ స్పీడ్‌తో ముందుకు సాగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి. అమరావతి, పోలవరం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సంక్షేమ కార్యక్రమాలన్నీ సజావుగా సాగుతుండడంతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. గత ప్రభుత్వం కంటే కూటమి సర్కారు వెయ్యి రెట్లు మెరుగ్గా పనిచేస్తోంది. మరో ఏడాదిలో అభివృద్ధి కార్యక్రమాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.

**రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రావడంలో ప్రవాసాంధ్రుల పాత్ర ఏమిటి?**

**జ:** గత ఇరవై నెలలుగా రాష్ట్రానికి భారీ పెట్టుబడుల రాకలో ప్రవాసాంధ్రుల పాత్ర ఎంతో ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధిలోనూ ఎన్ఆర్ఐల పాత్రే కీలకం. గత ఐదేళ్ల అరాచక పాలన కారణంగా పెట్టుబడులు పెట్టేందుకు ప్రవాసాంధ్రులు కొత్తల్లో కొంత వెనుకడుగు వేసిన మాట వాస్తవమే. చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రంలో మళ్లీ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ప్రవాస భారతీయులు ఆసక్తి చూపుతున్నారు. ఫలితంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పెట్టుబడులు ప్రవాహంలా వచ్చిపడుతున్నాయి.

**ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తవుతుందా?**

**జ:** రాజధానికి 2027 చివరి నాటికి ఒకరూపం వస్తుంది. అప్పటికి అక్కడ ప్రైవేటు నిర్మాణాలు కూడా వస్తాయి. ప్రస్తుతం యుద్ధప్రాతిపదికన శరవేగంతో రాజధాని నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దాదాపు 25వేల మంది 24/7 పని చేస్తున్నారు. హైకోర్టు, సెక్రటేరియట్, ఇతర భవనాలన్నీ ఇప్పటికే ఫౌండేషన్ పూర్తయ్యాయి. ఏపీఎన్ఆర్‌టీ చేపట్టిన ఐకాన్ టవర్స్ నిర్మాణం కూడా పురోగతిలో ఉంది. మంచి బ్లూ ప్రింట్‌తో రాజధాని నిర్మిస్తున్నారు. ఇందులో ప్రజాస్వామ్యం, సహకారం కూడా ప్రత్యక్షంగా కన్పిస్తున్నాయి. 'బిట్స్'లాంటి ప్రతిష్టాత్మక యూనివర్సిటీలు వస్తున్నాయి. చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఈసారి రాజధాని నిర్మాణం పూర్తవుతుందన్న నమ్మకం ఉంది.

**పార్టీలోకి కొత్తరక్తం రావాలన్న వాదనతో ఏకీభవిస్తున్నారా?**

**జ:** మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోకి యువ నాయకత్వం రావాలన్న మంత్రి లోకేష్ అభిప్రాయాన్ని నేనుపూర్తిగా సమర్థిస్తాను. అయితే ఇదే సమయంలో సీనియర్లు, యువ నాయకత్వాన్ని బ్యాలెన్స్ చేసుకుని ముందుకెళ్లాలి. రాష్ట్రం పది కాలాలపాటు పచ్చగాఉండాలంటే వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మళ్లీ రావాల్సిన అవసరం ఉంది. అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు రూపొందించుకొని జాగ్రత్తగా అడుగులు వేయాలి. యువత ముఖ్యమే. సేవాభావం కలిగిన యువత పార్టీలోకి వస్తే మంచి జరుగుతుంది. యువ నేత లోకేష్ నేతృత్వంలో మరో 40ఏళ్ల పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో క్రియాశీల పాత్ర పోషించబోతోంది.

## క్వాంటాస్ ఎయిర్‌లైన్స్ విజయవాడ కనెక్టివిటీ ప్రారంభం

హరికృష్ణ నార్నే (డాటా ఆర్కిటెక్ట్-క్వాంటాస్ ఎయిర్‌లైన్స్), అనిల్ అడుసుమల్లి గత డిసెంబరు నుంచి చేసిన ప్రయత్నాల ఫలితంగా ఏప్రిల్ నుంచి విజయవాడ (గన్నవరం) విమానాశ్రయం నుంచి కనెక్టివిటీని ప్రారంభిం చనున్నట్టు క్వాంటాస్ ఎయిర్‌లైన్స్ ధ్రువీకరిం చింది. 'సింగపూర్-విజయవాడ' మార్గంలో వారానికి మూడు రోజులు, 'బెంగళూరు-విజయ వాడ' మార్గంలో ప్రతిరోజూ విమాన సర్వీసులు ఉంటాయని క్వాంటాస్ ప్రతినిధులు తెలిపారు. దక్షిణ భారత ప్రయాణికులకు నిరంతర కనెక్టివిటీని అందిస్తామన్నారు. విజయవాడ రూట్‌లో ట్రాఫిక్ పనితీరును సమీక్షించిన తర్వాత వచ్చే సీజన్‌లో విశాఖపట్నం కనెక్టివిటీని కూడా పరిశీలిస్తామని తెలిపారు. హైదరాబాద్‌తో సమానంగా విజయవాడ నుంచి కూడా ప్రయాణికుల రద్దీ ఉంటుందన్నారు. ఈ రూట్ విజయవంతం కావడానికి అందరి మద్దతు కావాలన్నారు. హరికృష్ణ నార్నే, అనిల్ అడుసుమల్లి కృషి అభినందనీయమన్నారు.




## 2026 యూఎస్ వీసాల్లోనూ మనమే టాప్

అమెరికా హెచ్-1బీ వీసా ధర పెంపు, ట్రంప్ హెచ్చరికలు, అమెరికాలో ఎన్ఆర్ఐల ఇబ్బందులు.. ఇన్నింటి మధ్య మరోసారి యూఎస్ వీసాల్లో భారతీయులు అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. అయితే గతేడాదితో పోలిస్తే తగ్గుదల కొంతమేర కనిపించినా.. మొత్తంగా చూస్తే మాత్రం భారతీయుల డాలర్ డ్రీమ్స్ కంటిన్యూ అవుతున్నాయని చెప్పొచ్చు. యూఎస్ ఇమ్మిగ్రేషన్‌లో భాగంగా FY2026 కోసం H-1B వీసా గణాంకాలను విడుదల చేసింది.

డేటా ప్రకారం... కొత్త H-1B ఆమోదాలు ఈ సంవత్సరానికి 37% తగ్గాయి. గతేడాదితో పోలిస్తే దాదాపు 190,000 నుంచి 120,000కి తగ్గాయి. కొత్త ప్రత్యేక దరఖాస్తుదారుల సంఖ్య కూడా 30% తగ్గింది. దరఖాస్తులు 4,86,000 నుంచి దాదాపు 339,000కి పడిపోయాయి.

FY2026లో మొత్తం H-1B లబ్ధిదారులలో 71% మంది భారతీయులే ఉన్నారు. ఇది 2020లో గరిష్ఠ స్థాయి 74.9% కంటే కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ, 2004లో నమోదైన 43% వాటా కంటే ఇది ఇప్పటికీ చాలా ఎక్కువగా ఉంది.

USCIS డేటాను సోషల్ మీడియా థ్రెడ్‌లో విశ్లేషించిన ఇండియన్-అమెరికన్ వెంచర్ క్యాపిటలిస్ట్ డీడీ దాస్,క్షీణత వాస్తవమే అన్నారు. "మొత్తం మీద, H-1B వీసాలపై కోతఉన్నప్పటికీ.. భారతీయుల దరఖాస్తులు మాత్రం కొన సాగాయని చెప్పవచ్చన్నారు. భారతీయ నిపుణుల ఆధిపత్యం కంప్యూటర్ సంబంధిత ఉద్యోగాల పెరుగుదలతో దగ్గరి సంబంధం కలిగి ఉందని దాస్ అన్నారు.

వీసా పొడిగింపులతో సహా మొత్తం ఆమోద రేట్లు 71.9%కి తగ్గాయి. ఇది 21 సంవత్సరాల్లో అత్యల్ప స్థాయి. మొత్తం ఆమోదాలు దాదాపు 3,28,000 వద్ద ఉన్నాయి. ఇది దశాబ్దంలో అత్యల్పం అయినప్పటికీ మొత్తం దరఖాస్తులు 4,56,000 మార్కును తాకాయి. ఇది రికార్డులో రెండవ అత్యధిక సంఖ్య. ఈ డేటా వేతనాలలో స్థిరమైన పెరుగుదలను కూడా చూపిస్తుంది. H-1B కార్మికులకు సగటుపరిహారం 2004లో $53,000 నుంచి2026లో దాదాపు $120,000కి పెరిగింది. ఇది సగటు వార్షిక వృద్ధిని 4% ప్రతిబింబిస్తుంది.




## ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ ఆధ్వర్యంలో

# ఘనంగా ఇఫ్తార్ విందు

కువైట్: పవిత్ర రంజాన్ మాసంలో మహమ్మదీయులు ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేస్తున్నారు. కుదరవల్లి సుధాకరరావు ఆధ్వర్యంలో మద్దిన ఈశ్వర్‌నాయుడు అధ్యక్షతన కంచనరెడ్డి శేఖర్, పటాన్ ఖాదర్‌ఖాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఫర్వానియా ప్రాంతంలో ఉన్న ఒమేరియా పార్కులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కువైట్‌లోని పలు ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా సుధాకరరావు విందుకు విచ్చేసిన ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. 'రంజాన్ మాసం అందరిలోనూ క్రమశిక్షణ, సహనం, దైవభక్తి పెంపొందించే పవిత్ర మాసం. రంజాన్ శాంతి, సోదరభావం అనే సందేశాన్ని, మానవాళికి హితాన్ని బోధిస్తుంది. ఈ నెలలో అందరూ ఇతరుల పట్ల దయ, సానుభూతి, ప్రేమ ప్రదర్శిస్తారు' అన్నారు.

అధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు మాట్లాడుతూ టీడీపీ ఎల్లప్పుడూ మైనార్టీల పక్షపాత పార్టీ అన్నారు.




ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.

కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ ఎంపవర్‌మెంట్ కో-ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకరరావు, ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ అధ్యక్షుడు మద్దిన ఈశ్వర్‌నాయుడు, ఎన్ఆర్ఐ టీడీపీ సీనియర్ నాయకుడు మాలేపాటి సురేష్‌బాబునాయుడు, సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డి శేఖర్, ఎన్ఆర్ఐ టీడీపీ మైనార్టీ నాయకుడు పటాన్ ఖాదర్‌ఖాన్, కొల్లి ఆంజనేయులు, ఖాదరున్, వేణు రాజు, గాజులపల్లి సుబ్బారెడ్డి, తిరుపతి రాజు, జిలానీ బాషా, సుబ్బు, మహేష్ కోడూరి, చిన్నా రాజు, గల్ఫ్ జనసేన నాయకుడు, గల్ఫ్ జాతీయ కన్వీనర్ కంచన శ్రీకాంత్, కువైట్ కన్వీనర్ అంజనకుమార్ పగడాల, ఆకుల రాజేష్, కువైట్ సహ కన్వీనర్లు జగిలి ఓబులేష్, ఆలీషేక్, ఇమ్మిడిసెట్టి సూర్యనారాయణ, ప్రేం రాయల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.
















# హడావిడి దర్యాప్తులు, అరెస్టులు రాజ్యాంగ విరుద్ధం

## ఢిల్లీలో రౌస్ ఎవెన్యూ కోర్టు కీలక వ్యాఖ్యలు




మనీలాండరింగ్ నిరోధక చట్టం అమలు జరుగుతున్న తీరుపై ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరైట్ హడావిడి దర్యాప్తులు చేయడం, అరెస్టులకు దిగడం రాజ్యాంగ హక్కులకు విరుద్ధమవుతుందని పేర్కొంది. ప్రాథమిక నేరం నిరూపించకముందే పీఎంఎల్‌ఏ కింద అరెస్ట్ చేసి, దీర్ఘకాలం జైలులో ఉంచరాదని ప్రత్యేక న్యాయమూర్తి (పీసీ చట్టం) జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

**సీబీఐ అధికారిపై డిపార్ట్‌మెంట్ చర్యలు**

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి సిసోడియాతో సహా నిందితులందరికీ రౌస్ ఎవెన్యూ కోర్టు శుక్రవారం నాడు క్లీన్ చిట్ ఇచ్చింది. సీబీఐ ఛార్జిషీటులో మెరిట్ లేదంటూ కేసు నుంచి 23 మంది నిందితులకు విముక్తి కల్పించింది. ఢిల్లీ ఎక్సైజ్ కేసును ఇన్వెస్టిగేట్ చేసిన సీబీఐ అధికారిపై డిపార్ట్‌మెంట్ పరమైన చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పీఎంఎల్‌ఏ కింద కేసులపై ప్రత్యేక న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాథమిక నేరం లేకపోతే మనీలాండరింగ్ కేసు నిలువదంటూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయాన్ని ప్రత్యేక న్యాయమూర్తి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముందస్తు నిర్బంధం శిక్షలా మారకూడదని అన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగం హామీ ఇచ్చిందని, అది చట్టపరమైన సమతుల్యతతోనే పరిమితం చేయాలని అన్నారు. న్యాయం అనేది సులభమైన కథనాన్ని అనుసరించదని, సాక్ష్యాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటుదని స్పష్టం చేశారు.

# బీహార్ కన్నా మెరుగ్గా తమిళనాడు ఎన్నికలు

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెల్లడి




తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారం సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ ప్రక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు.

**కౌటింగ్ అయిన వారం వరకూ..**

ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎల(క్టానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను వెరిఫై చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

# అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట

## మద్యం పాలసీ కేసులో నిందితులకు క్లీన్‌చిట్

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.



**నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు : కంటతడి పెట్టిన కేజ్రీవాల్**

కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ, 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలు సిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు.

# కోల్‌కతాలో భూకంపం




## 45 సెకన్ల పాటు భూమి కంపించిన భూమి

కోల్‌కతాలో భూకంపం సంభవించింది. వెంటనే అప్రమత్తమైన ప్రజలు భయాందోళనలతో తమ ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. మధ్యాహ్నం 1:22 గంటల ప్రాంతంలో సుమారు 45 సెకన్ల పాటు భూమి కంపించినట్టు తెలుస్తోంది. ఈ భూకంపానికి సంబంధించిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

కోల్‌కతా మాత్రమే కాకుండా హౌరా, హుగ్లీ, సుందర్‌బన్స్ ప్రాంతాలు కూడా భూకంప ప్రభావానికి గురయ్యాయని వార్తలు వినిపిస్తున్నాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌లో 5.4 గా నమోదైనట్లు తెలుస్తోంది. అయితే, ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రమాదం వాటిల్లలేదని, ప్రజలు సురక్షితంగా ఉన్నారని సమాచారం. కేంద్రమంత్రి సుకాంత మజుందార్ కోల్‌కతాలో ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో భూమి ప్రకంపించిన వీడియో సోషల్ మీడియాలో ఒకటి వెరల్‌గా మారింది. ఐఏఎన్ఎస్ దీనిపై ట్వీట్ చేసింది.



# 'సౌత్ గ్రూప్' అని పిలవడం సరికాదు

## ఢిల్లీ లిక్కర్ కేసులో పేరుపై సీబీఐ కోర్టు తీవ్ర అభ్యంతరం




ఢిల్లీ లిక్కర్ కేసులో పేరుపై సీబీఐ కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. లిక్కర్ కేసులో కొంతమంది నిందితులను వారి ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని 'సౌత్ గ్రూప్' అని పిలవడం సరైన పద్ధతి కాదని న్యాయస్థానం హెచ్చరించింది. 'సౌత్ గ్రూప్' అనే పదానికి చట్టంలో ఎలాంటి ఆధారం లేదని స్పష్టం చేసింది. నేరం నిరూపించడానికి ప్రాంతం లేదా వారు ఎక్కడి వాళ్లు అన్నది సంబంధం లేదని తేల్చిచెప్పింది. మరి మిగతా నిందితులను 'నార్త్ గ్రూప్' అని ఎందుకు పేరు పెట్టలేదని, ఇది ఒకపక్షపాతంగా కనిపిస్తోందని మందలించింది. ప్రాంతం ఆధారంగా ఇలా పిలవడం వల్ల ప్రజల్లో, కోర్టులో కూడా ఒక తప్పుడు భావన కలుగుతుందని సీబీఐ కోర్టు అభిప్రాయపడింది. క్రిమినల్ కేసులు వ్యక్తి చేసిన పనిపై ఆధారపడి ఉండాలని, అతను ఎవరు..?, ఎక్కడి వాళ్లు,? అన్నవిషయంపై కాదని స్పష్టం చేసింది. నిందితుడిని అతని చర్యల ఆధారంగా మాత్రమే విచారించాలని సూచించింది. అతని జాతి, ప్రాంతం, జాతీయత వంటి అంశాలను ఈ కేసులోకి లాగడం తగదని పేర్కొంది. ఇలా చేయడం న్యాయమైన విచారణ హక్కుకు విరుద్ధమని తెలిపింది. అమెరికా కోర్టు ఇచ్చిన ఒక తీర్పును కూడా ఉదాహరణగా సీబీఐ కోర్టు ప్రస్తావించింది. జాతి లేదా జాతీయత ఆధారంగా నిందితులను పిలవడం తప్పని అక్కడ కూడా చెప్పారని న్యాయస్థానం గుర్తు చేసింది. ఇకపై చార్జ్‌షీట్లు తయారు చేసే సమయంలో దర్యాప్తు సంస్థ చాలా జాగ్రత్తగా ఉండాలని సీబీఐ కోర్టు హెచ్చరికలు జారీ చేసింది. నిందితుల గురించి తటస్థంగా, సాక్ష్యాల ఆధారంగా మాత్రమే రాయాలని సూచించింది. ప్రాంతం, గుర్తింపు వంటి అంశాలను ఉపయోగించడం మానుకోవాలని మందలించింది. నిందితుడు చేసిన నేరాన్ని మాత్రమే చూడాలని.. అతను ఎక్కడి వారన్నది కాదని సీబీఐ కోర్టు స్పష్టం చేసింది.

### చిన్నారులపై లైంగిక వేధింపుల కేసులో

# జ్యోతిర్‌మఠం స్వామికి తాత్కాలిక రక్షణ



చిన్నారులపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతిర్‌మఠం శంకరాచార్య అవిముక్తేశ్వరానంద స్వామికి ఉపశమనం కలిగింది. ఈ కేసులో ఆయనను అరెస్టు చేయకుండా తాత్కాలిక రక్షణ కల్పిస్తూ అలహాబాద్ హైకోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకూ ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయి. అవిముక్తేశ్వరానందపై తులసి పీఠాదీశ్వర్ స్వామి రామభద్రాచార్య శిష్యుడు అశుతోష్ బ్రహ్మచారి సెక్షన్ 173(4) కింద జిల్లా కోర్టులో ఫిర్యాదు చేశారు. గురుసేవ పేరుతో గురుకులంలోను, మాఘమేళాలోనూ పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు విచారణ జరిపిన పోక్సో ప్రత్యేక కోర్టు ఏడీజే వినోద్ కుమార్ చౌరాసియా దీనిపై కేసు నమోదు చేసి, విచారణ జరపాలని ప్రయాగరాజ్‌లోని ఝూన్సీ పోలీస్ స్టేషన్ అధికారులను ఇటీవల ఆదేశించారు. కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో అవిముక్తేశ్వరానంద, ఆయన శిష్యుడు ముకుందానంద్ గిరి, మరో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులపై ఝూన్సీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఈ కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిలు ఇవ్వాలని కోరుతూ అలహాబాద్ హైకోర్టులో అవిముక్తేశ్వరానంద వేసిన పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చింది. మీడియా సిబ్బంది కూడా పెద్దఎత్తున ఆశ్రమం వద్దకు చేరుకున్నారు. అవిముక్తేశ్వరానంద యథాప్రకారం రోజువారీ ప్రార్థనలు, కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆయన శిష్యుడు సంజయ్ సాండే తెలిపారు.

**నార్కో అనాలసిస్ పరీక్షకు సిద్ధమే**

పోక్సో కేసు చట్టం కింద తనమీద నమోదైన లైంగిక వేధిపుల కేసులో సత్యం బయటకు రావడానికి నార్కో అనాలసిస్ పరీక్ష అవసరమనుకుంటే అందుకు సిద్ధమేనని స్వామి అవిముక్తేశ్వరానంద స్వామి శుక్రవారం ఉదయం తెలిపారు. అన్ని సాక్ష్యాలను తమ లాయర్లు కోర్టుకు సమర్పిస్తారని అన్నారు. తనపై పెట్టిన తప్పుడు కేసులు నిలవనని, ప్రజలే నిజం తెలుసుకుంటారని, సత్యం బయటకు వస్తుందని చెప్పారు. తనను అప్రతిష్టపాలు చేసేందుకు, ఈ కేసును తనపై బనాయించినట్టు ఆరోపించారు.

# యుద్ధం ప్రకటించిన పాక్





- అఫ్గాన్‌పై వరుస వైమానిక దాడులు
- ఆపరేషన్ గజబ్ లిల్ హక్‌గా ప్రకటన
- పాక్ ఎఫ్-16 కూల్చేశామన్న అఫ్గాన్
- భారత్‌పై నిందలకు దిగిన పాక్ రక్షణ మంత్రి

పాకిస్థాన్- అఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్‌పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్టు తెలిపింది. ఈమేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఫ్గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు..

### ఆపరేషన్ గజబ్ లిల్ హక్..

గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలువినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు.కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది.

### పాక్ ఎఫ్-16 కూల్చేశాం

పాక్- అఫ్గాన్ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇరుదేశాల సరిహద్దుల్లో భీకర దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తమ గగనతలంలోకి ప్రవేశించిన పాక్ ఎఫ్-16 యుద్ధ విమానాన్ని కూల్చివేశామని అఫ్గాన్ ప్రకటించినట్టు తెలుస్తోంది. ఈమేరకు ఆ దేశ భద్రతా దళాలను ఉటంకిస్తూ అక్కడి మీడియా తెలిపింది. పాక్‌కు చెందిన ఓ యుద్ధ విమానం కాలిపోతున్న దృశ్యాలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మరోవైపు.. అఫ్గాన్ దళాలకు దీటుగా తమ సైన్యం స్పందిస్తోందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. దురాక్రమణలను అణిచివేసే సామర్థ్యం తమ సైన్యానికి ఉందన్నారు.

### భారత్‌పై నిందలు వేసిన ఖవాజా..

ఓవైపు సరిహద్దుల్లో దాడులు కొనసాగుతుండగా.. పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్ లక్ష్యంగా నోరుపారేసుకున్నారు. అఫ్గాన్ భారతదేశంలో ఓ కాలనీగా మారిపోయిందని ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. తాలిబన్లు ప్రపంచంలోని ఉగ్రవాదులందరినీ సమీకరించి ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్నారని ఆరోపించారు. స్నేహపూర్వక మార్గాలతో ఇరుదేశాల మధ్య స్థిరత్వాన్ని తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నిస్తున్నామన్నారు. కానీ ఆ దేశం భారత ప్రతినిధిగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. పాక్‌పై జరుగుతున్న దాడులకు తమ దళాలు దీటుగా స్పందిస్తున్నాయన్నారు.

## సూసైడ్ స్క్వాడ్‌తో అఫ్గాన్ సిద్ధం?


ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. పాక్‌ను ధీటుగా ఎదుర్కొనేందుకు ఆఫ్ఘనిస్తాన్ ఆత్మాహుతి దాడులకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా సూసైడ్ స్క్వాడ్‌ను ఆఫ్ఘన్ సిద్ధం చేసిందని స్థానిక మీడియా పేర్కొంది. బెల్టు బాంబులు, కారు బాంబులతో తమ ఆత్మాహుతి దళం సిద్ధంగా ఉందని, పాక్‌లోని కీలక స్థావరాలపై దాడులు చేస్తామని వెల్లడించింది. తాలిబన్ల అగ్రనేత హమ్దుల్లా ఫిత్రాత్ మాట్లాడుతూ పాకిస్తాన్ సరిహద్దులోని దురండ్ లైన్‌వద్ద పక్తియా, పక్తికా, ఖోస్ట్ ప్రాంతాల్లో తమ సైన్యం దాడులు చేస్తోందన్నారు. మరోవైపు పాకిస్తాన్ కీలక పట్టణాలైన ఇస్లామాబాద్, అబోటాబాద్, నౌషేరా, జమ్రుడ్ ప్రాంతాలపై తమ వాయుదళం వైమానిక దాడులు చేసిందని ఆఫ్ఘనిస్తాన్ రక్షణశాఖ వెల్లడించింది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో దాడులు చేసినట్లు తెలిపింది. ఉదయం తమ దేశంలోని కాబూల్, కాందహార్‌వంటి పట్టణాలపై దాడులు చేసినందుకు ప్రతీకారంగా తాము కూడా పాకిస్తాన్‌లోని స్థావరాలపై దాడులు చేసినట్లు ఆఫ్ఘన్ రక్షణ శాఖ పేర్కొంది.



## ఇజ్రాయెల్‌ను వీడండి!

### స్వదేశానికి రావాలంటూ అమెరికా రాయబారి పిలుపు

ఇరాన్- అమెరికా మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియాకు యుద్ధనౌకలను పంపుతూ టెహ్రాన్‌పై అగ్రరాజ్యం బెదిరింపులకు పాల్పడుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబారి అక్కడి ఎంబసీలోని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ఇజ్రాయెల్‌ను వీడి స్వదేశానికి వెళ్లాలని అమెరికా రాయబారి మైక్ హకబీ సూచించారు. సిబ్బంది స్వదేశానికి వెళ్లడానికి అయ్యే ఖర్చులను యూఎస్ ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ప్రస్తుతం భయపడాల్సిన అవసరం లేదని.. కానీ ఇరాన్‌పై అమెరికా విరుచుకుపడకముందే ఇజ్రాయెల్ వీడితే మంచిదని సూచించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న నేపథ్యంలో ఇరాన్‌పై దాడులకు దిగే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. తమతో అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే.. టెహ్రాన్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అయినప్పటికీ అణు ఒప్పంద చర్చల్లో ప్రతిష్టంభనలు నెలకొంటున్నాయి. ఈక్రమంలో అమెరికా రాయబారి ఇజ్రాయెల్‌లోని తమ ఎంబసీకి తాజా ఆదేశాలు చేయడం గమనార్హం. దీంతో అగ్రరాజ్యం ఇరాన్‌పై దాడులు చేయనుందా? అని పశ్చిమాసియా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరో వైపు అమెరికా తమపై దాడి చేస్తే.. ఆ దేశంతోపాటు తాము ఇజ్రాయెల్ లక్ష్యం చేసుకుంటామని ఇరాన్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించింది. పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలనూ నాశనం చేస్తామని ప్రకటించింది. దీంతో ఇజ్రాయెల్ సైతం అప్రమత్తమైంది.



## అమెరికా వర్శిటీల్లో తగ్గిన భారతీయ విద్యార్థులు



అమెరికా యూనివర్సిటీల్లో భారతీయ విద్యార్థుల నమోదు ఇటీవల తగ్గినట్టు తాజా నివేదిక పేర్కొంది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఆగస్టు 2025లో ఈ సంఖ్య 45శాతం తగ్గినట్టు గ్రాడ్యుయేట్ మేనేజ్మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజా వైట్ పేపర్లో తెలిపింది. అంతర్జాతీయ దరఖాస్తులు ఐరోపా (యూకే మినహా), ఆసియా దేశాల్లో పెరగగా.. అమెరికా, కెనడా, యూకేకు తగ్గినట్టు ఈ నివేదిక పేర్కొంది. భారతీయ విద్యార్థుల నమోదు తగ్గడానికి వీసా నిబంధనలు కఠినతరం చేయడంవంటి అంశాలే ప్రధాన కారణమని తాజా నివేదిక వెల్లడించింది. చదువు పూర్తైన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితివంటి అంశాలు ఇందుకు కారణంగా పేర్కొంది.

ఆర్థిక స్తోమత కూడా ఓ ప్రతికూల అంశమేనని, రూపాయి పతనంతో ఆర్థికంగా భారం కావడంవంటివి ప్రభావం చూపినట్టు తెలిపింది. గతేడాది మేలో వీసా ఇంటర్వ్యూలు తాత్కాలికంగా నిలిపివేయడం, సోషల్ మీడియా వెట్టింగ్‌పై కొత్త మార్గదర్శకాలు కూడా విద్యార్థుల నమోదుపై ప్రభావం చూపినట్టు తాజా నివేదిక వెల్లడించింది. అక్కడి యూనివర్సిటీల్లో అడ్మిషన్ వచ్చినప్పటికీ.. ఆలస్యం కారణంగా కొందరు విద్యార్థులు క్యాంపస్‌లలో చేరలేకపోయారని అభిప్రాయపడింది.

## 'లెక్క పెట్టండి.. లెక్క పెట్టినంతా పట్టుకుపోండి'

'అబ్బా.. ఇలాంటి బాస్ మాకు కూడా ఉంటే ఎంత బాగుంటుంది' అని ఉద్యోగులందరూ ఈర్ష్య పడేలా చైనాకు చెందిన ఒక కంపెనీ యజమాని ఏకంగా 180మిలియన్ యువాన్లు (రూ.240కోట్లు) తన ఉద్యోగులకు బోనస్‌గా అందజేశారు. అదీ కూడా ఒక్కొక్కరికీ ఇంత మొత్తమని నిర్దేశించకుండా మీరు ఎంత లెక్కపెడతారో అంతా తీసుకుని వెళ్లమంటూ బంపరాఫర్ ఇచ్చారు. ఉద్యోగులు నోట్లకట్టలు చేతిలో పట్టుకుని ఆనందంగా వెళ్తున్న దృశ్యాలు సామాజిక మధ్యమంలో వైరల్ కావడంతో అందరూ కంపెనీ యజమాని కుయ్ పీజున్ పెద్దమనసును మెచ్చుకుంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. హెనాన్ కువాంగ్‌షా క్రేన్ లిమిటెడ్ అనే కంపెనీ ఈ ఏడాది ఆర్జించిన 270 మిలియన్ యువాన్ల లాభంలో సుమారు 70శాతాన్ని తనఉద్యోగులకే పంచేసింది. దీనికోసం పెద్ద హాల్‌లో 800 టేబుల్స్ వేసి వాటిపై కుప్పలు కుప్పల నోట్లను పరిచింది. నిర్దేశిత సమయంలో ఉద్యోగులు అందులోంచి ఎన్ని నోట్లు లెక్కపెడతారో అవన్నీ వారివేనని ప్రకటించడంతో వారు చకచకా వాటిని లెక్కపెట్టి కట్టలు కట్టి ఆనందంగా తీసుకుపోయారు. నోట్లు వేగంగా లెక్కపెట్టడం కోసం కొందరైతే కొన్ని రోజులపాటు శిక్షణ కూడా పొందారని సామాజిక మాధ్యమంలో మీమ్స్ వెల్లువెత్తాయి. అనంతరం సిబ్బందికి వాషింగ్ మెషీన్లు కూడా అందజేశారు. అంతేకాక కారు లోన్లు, మార్టిగేజ్ లోన్లతో ఇబ్బంది పడుతున్న యువ సిబ్బంది తమను సంప్రదిస్తే ఆర్థికంగా సహాయం చేస్తామని ప్రకటించారు. కాగా, 2002లో స్థాపించిన ఈ కంపెనీ 130 దేశాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నది.



చైతన్య రథం
సినిమా
శనివారం 28 ఫిబ్రవరి 2026 X


# ప్రధానితో కొత్త జంట



రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఒక్కటైన విజయ్ దేవరకొండ-రష్మిక జంట.. ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఆయనతో నవ్వుతూ దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హైదరాబాద్‌లో జరగనున్న తమ వివాహ రిసెప్షన్‌కు రావాల్సిందిగా ప్రధానికి ఆహ్వాన పత్రిక అందజేశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో విరోష్ రిసెప్షన్ జరగనుంది. ఇప్పటికే కేంద్ర మంత్రి అమిత్‌షాతో పాటు పలువురు సినీ రాజకీయ ప్రముఖులను విరోష్ జోడీ ఆహ్వానించింది. బంజారాహిల్స్‌లోని తాజ్ హోటల్ రిసెప్షన్‌కు వేదిక కానుంది. సినీ సెలబ్రిటీలతోపాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

## అందరి దృష్టి
# విరోష్ నగలపైనే...
## కోడలికి మాధవి ఊహించని బహుమతి!





ఉదయ్‌పూర్‌లో నిన్న అంగరంగ వైభవంగా జరిగిన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా 'విరోష్' జంట ధరించిన రాజసం ఉట్టిపడే నగలపైనే అందరి కళ్లు ఉన్నాయి. అచ్చం రాజుల కాలం నాటి శైలిని తలపించేలా ఉన్న ఆ ఆభరణాలు కేవలం అలంకరణ మాత్రమే కాదు, వాటి వెనుక పది నెలల కష్టం, ఒక తల్లి ప్రేమ కూడా దాగి ఉన్నాయి. ఆ అద్భుతమైన జ్యువెలరీ విశేషాలు ఇప్పుడు చూద్దాం..

ఈ పెళ్లిలో అన్నింటికంటే ప్రత్యేకంగా నిలిచింది విజయ్ దేవరకొండ తల్లి మాధవి తన కోడలికి ఇచ్చిన బహుమతి. తన ఇంటి మహాలక్ష్మిగా అడుగుపెడుతున్న రష్మిక కోసం ఆమె ప్రత్యేకంగా బంగారు గాజులను చేయించి కానుకగా ఇచ్చారు. అత్తగారి నుంచి అందిన ఈ వెలకట్టలేని బహుమతిని ధరించి రష్మిక మురిసిపోయింది. తొమ్మిది గజాల ఎరుపు రంగు పట్టుచీరలో, అత్తమ్మ ఇచ్చిన గాజులతో రష్మిక అచ్చం ఒక దేవతలా మెరిసిపోయింది. కేవలం నగలే కాదు, ఆ కుటుంబం రష్మికను ఎంత ప్రేమగా ఆహ్వానించిందో ఈ గిఫ్ట్ చెప్పకనే చెప్తోంది.

రష్మిక ధరించిన నగలను చూస్తుంటే ఏదో కోటలోని రాణిని చూస్తున్నట్టుగా ఉంది కదూ.. ఈ అద్భుతమైన ఆభరణాలను రూపొందించడానికి ప్రముఖ 'శ్రీ జ్యువెలర్స్' సంస్థకు దాదాపు 10 నెలల సమయం పట్టిందట. దక్షిణ భారతదేశ నిర్మాణ శైలిని ప్రతిబింబించేలా, యాంటిక్ మ్యాట్ ఫినిషింగ్‌తో వీటిని తయారు చేశారు. లోతైన నక్షీ పనితనం, సన్నని రవ్వ డిటైలింగ్‌తో కూడిన 11 రకాల ఆభరణాలను రష్మిక ధరించింది. సంప్రదాయ చోకర్లు, భారీ హారాలు ఆమెకు ఒక రాయల్ లుక్ ఇచ్చాయి. ఈ నగలు కేవలం బంగారం మాత్రమే కాదు, మన సంస్కృతికి నిదర్శనంగా నిలిచాయి.

ఇక ఒకవైపు రష్మిక నగలు టాక్ ఆఫ్ ది టౌన్ అయితే... మరోవైపు విజయ్ దేవరకొండ తన ట్రెడిషనల్ పట్టు పంచెలో, ఐవరీ కలర్ కుర్తాలో ఎంతో హుందాగా కనిపించాడు. ఇక పెళ్లిలో ఫోన్లకు అనుమతి లేకపోయినా వారు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు చూస్తుంటే వీరిద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా అనిపిస్తోంది. కేవలం కొంతమంది సన్నిహితుల మధ్య ఎంతో ప్రైవేట్‌గా జరిగిన ఈ వేడుకలో విజయ్ కూడా తన శైలికి తగ్గట్టుగా క్లాసిక్ నగలను ధరించాడు. వీరిద్దరిని చూస్తుంటే 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అనే మాటకు నిలువెత్తు సాక్ష్యంగా కనిపిస్తున్నారు.


## 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఓటీటీ డీల్ క్లోజ్..
# భారీ ఆఫర్ ఇచ్చిన నెట్‌ఫ్లిక్స్!




పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' విడుదలకు ముందే బిజినెస్‌లో దూసుకుపోతోంది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన 'ఆరా ఆఫ్ ఉస్తాద్', 'దేఖ్‌లేంగే సాలా' పాటలు మంచి రెస్పాన్స్ సాధించాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సుమారు రూ.80 కోట్లకు సొంతం చేసుకున్నట్లు టాక్.

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని,వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్‌కల్యాణ్ సరసన శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. దర్శకుడు హరీశ్‌శంకర్ పవన్ స్టైల్‌కు తగ్గట్టుగా మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామాను మిళితం చేసి కథను తెరకెక్కించినట్లు టాక్. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. గతంలో పవన్ సినిమాలైన జల్సా, అత్తారింటికి దారేది, గబ్బర్‌సింగ్ చిత్రాలకు ఆయన ఇచ్చిన ఆల్బమ్‌లు పెద్ద హిట్లు కావడంతో ఈసారి కూడా మ్యూజిక్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. మార్చి 26న విడుదలకు సిద్ధమవుతున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఓటీటీ ఎంట్రీకి
# నిఖిల్ రెడీ!



యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా స్వయంభుపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే వచ్చిన టీజర్ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి రేకెత్తించింది. విజువల్స్, యాక్షన్ ఎపిసోడ్‌లు, నిఖిల్ లుక్.. అన్నీ కలిపి సినిమాపై హైప్‌ను మరింత పెంచాయి. ఇదే సమయంలో 'స్వయంభు'ను రెండు భాగాలుగా రిలీజ్ చేయనున్నట్లు నిఖిల్ స్వయంగా ప్రకటించడం విశేషం. ఈ నిర్ణయం కథ పరిమాణం ఎంత భారీగా ఉండబోతుందో సూచిస్తోంది.

ఈ సినిమాలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. పీరియడ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో యాక్షన్‌తో పాటు ఎమోషన్స్‌కు కూడా పెద్ద పీట వేయనున్నట్టు సమాచారం.

ఇక వెండితెరపైనే కాకుండా నిఖిల్ ఇప్పుడు డిజిటల్ ప్రపంచంలోకి కూడా అడుగుపెడుతున్నాడు. త్వరలో ఓ వెబ్ సిరీస్‌తో ఓటీటీ ప్లాట్‌ఫామ్‌పై తన ఎంట్రీ ఉంటుందని ఆయన వెల్లడించాడు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్న నిఖిల్... ప్రతి ప్రాజెక్ట్‌తో తన స్థాయిని పెంచుకునే ప్రయత్నంలో ఉన్నాడు. భారీ సినిమాలు, సీక్వెల్స్, ఇప్పుడు ఓటీటీ ఎంట్రీ.. ఈ మూడు మార్గాల్లోనూ సత్తా చాటాలని నిఖిల్ భావిస్తున్నాడు. మరి ఆయన డిజిటల్ డెబ్యూ ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందోనని ఆసక్తిగా మారింది.

## వివేక్ ఒబెరాయ్...
# 'స్పిరిట్' లుక్

ప్రభాస్ కథా నాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర అప్డేట్‌ను సందీప్ వంగా పంచుకున్నారు. ఇందులో ప్రతి నాయకుడిగా నటిస్తున్న వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల చేశారు. 2027 మార్చి 5న ఈ మూవీని రిలీజ్ చేయనున్నారు. ఇప్పటి దాకా తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ ఇందులో కనిపించనున్నారు. ఆయన పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. పోలీసు కథతోపాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. త్రిప్తి దిమ్రీ కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రా న్ని విడుదలచేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.




## పవర్ పేటలో...
# సందీప్ సరసన మిరాయ్ బ్యూటీ

హీరో సందీప్ కిషన్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తర్వాత మరోసారి పొలిటికల్ యాక్షన్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. 'పవర్ పేట' అనే సినిమాను చేయబోతున్నాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే యాక్షన్ డ్రామాలో సందీప్ పాత్రకు మాస్ మరియు ఎమోషనల్ షేడ్స్ ఉండబోతున్నాయని తెలుస్తోంది. మొదట ఈ కథను యంగ్ హీరో నితిన్‌తో తెరకెక్కించాలని భావించినప్పటికీ... ఆ ఆలోచన మళ్ళీ మారి సందీప్‌కిషన్ వైపు వెళ్లింది. కృష్ణ చైతన్య దర్శకత్వంలో, 70 ఎంఎం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో నిర్మాణం జరుగుతోంది. మొదట మూడు భాగాలుగా ప్లాన్ చేసిన కథను, తర్వాత ఒకే భాగంగా తీసుకురావాలని నిర్ణయించారని సమాచారం.

హీరోయిన్‌గా మిరాయ్ ఫేమ్ రితికా నాయక్ సందీప్ సరసన నటించనున్నారు. ఇప్పటికే ఆనంద్ దేవరకొండ, వరుణ్ తేజ్ వంటి ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్న రితిక... పవర్‌పేట ద్వారా మరింత గుర్తింపు పొందనున్నారు. అదనంగా సందీప్ డిజిటల్ స్పేస్‌లో అడుగుపెట్టి, సూపర్ సుబ్బును చేస్తున్నాడు. ఇది త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు రానుంది. అలాగే, తమిళ స్టార్ హీరో విజయ్ కొడుకు జాసన్ సంజయ్ దర్శకత్వంలో సిగ్మాలో కూడా నటిస్తున్నారు. ప్రొడ్యూసర్‌గా వెంకటాద్రి టాకీస్ ద్వారా రెండు కొత్త సినిమాలను అనౌన్స్ చేసి, విభిన్న కథలతో ప్రయోగాలు చేస్తూ ముందుకు సాగుతున్న సందీప్‌కు 'పవర్‌పేట' కీలక మలుపుగా మారవచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

